జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

సంపుటి 6 సంచిక 22 | హైదరాబాద్, నవంబరు 17 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523



## నటశేఖరుడికి తుది వీడ్కోలు..

హైదరాబాద్: తుది శ్వాస విడిచిన సూపర్ స్టార్ కృష్ణ అంత్యక్రియలు ముగిశాయి. భారీ జనసందోహం మధ్య పద్మాలయ స్టూడియో నుండి అంతిమ యాత్ర కొనసాగింది. హైదరాబాద్ లోని పద్మాలయ స్టూడియో నుంచి మొదలైన అంతిమ యాత్రలో బంధువులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ లాంఛనాలతో కృష్ణ అంత్యక్రియలు నిర్వహించారు. కృష్ణ పార్థీవ దేహానికి పోలీసులు గౌరవ వందనం అనంతరం పోలీసులు మూడు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపి పోలీసులు సంతాపం తెలిపారు. మహేష్ బాబు తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో ట్విస్ట్

### బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి నగదు తరలింపు..!



ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక విషయాలు బయటపడుతున్నాయి. బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీకి ప్రైవేట్ ఛార్టర్ విమానాల ద్వారా నగదును తరలించినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. దీనికి సంబంధించి జెట్ సెట్ గో చార్టర్ విమానాల ద్వారా నగదు తరలించినట్లు భావిస్తున్నారు. జెట్ సెట్ గో సంస్థపై ఈడీ ఆరా తీస్తోంది. జెట్ సెట్ గో కార్యకలాపాలపై వివరాలు ఇవ్వాలంటూ ఎయిర్ పోర్ట్ అథారిటీకి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ లేఖలు రాసింది. జెట్ సెట్ గో కార్యకలాపాలు, లావాదేవీల డేటాను ఇప్పటికే ఈడీ సేకరించినట్లు తెలుస్తోంది. స్పెషల్ ఫ్లైట్స్ లో వెళ్లిన వారి జాబితాను ఈడీ సేకరించినట్లు సమాచారం. బేగంటపేట ఎయిర్ పోర్టులో స్క్రీనింగ్ లేకపోవడం, ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ చేతిలో ఎయిర్ పోర్ట్ ఉ ఒడటంతో.. నేరుగా రన్ వే పైకి వీఐపీల వాహనాలు వెళ్లినట్లు తెలుస్తోంది. వీఐపీలతో కలిసి లిక్కర్ స్కామ్ సూత్రధారులు డబ్బు తరలించినట్లు అనుమానిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల రాజకీయ నేతల అండతోనే స్కాం జరిగిందని ఈడీ అనుమానిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో అరబిందో ఫార్మా హెూల్ టైమ్ డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డిని, మరో మద్యం వ్యాపారి వినయ్ బాబును ఈడీ అధికారులు అరెస్టు చేశారు.

## హైదరాబాద్ వేదికగా సైన్స్ ఫెస్టివల్..

### ప్రపంచ దేశాల నుంచి అతిథుల రాక




హైదరాబాద్: "ఫ్యూచర్ ఈజ్ నౌ" అనే అంశాన్ని బేస్ చేసుకుని హైదరాబాద్‌లో ఇండియా సైన్స్ ఫెస్టివల్ జరగబోతోంది. ఈ ఫెస్టివల్ మన ఫ్యూచర్‌ని, సైన్స్ అంట్ టెక్నాలజీలో భవిష్యత్తులో రూపొందించే పలు నూతన ఆవిష్కరణలకు మార్గం కానుంది. ఈ విషయాన్ని ఐటీ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేశ్ రంజన్ వెల్లడించారు. ఇండియా సైన్స్ ఫెస్టివల్ 2023 పోస్టర్‌ని ఇవ్వాల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ శాంత థౌతం, ఫాస్ట్ ఇండియా సిఈవో జయంత్ కృష్ణ, డైరెక్టర్ జనరల్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ అజిత్ రంగ్నేకర్, ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవ్ దేవ్ సరస్వత్ ఉన్నారు, ఇక.. ప్రభుత్వ మాజీ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్, అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన శాస్త్రవేత్త, ప్రొఫెసర్ కె. విజయరాఘవన్, ఐఎస్ఎఫ్ 2023కి చీఫ్ సైంటిఫిక్ అడ్వైజర్‌గా వ్యవహరించనున్నారు.

# ఆపరేషన్ 'కమల్'..

### ఢిల్లీ నుంచి తెలంగాణ కాంగ్రెస్ నేతలకు పిలుపు.. బీజేపీలోకి మర్రి శశిధర్‌రెడ్డి..!



ఢిల్లీ: భారతీయ జనతా పార్టీ ఆపరేషన్ 'కమల్'ని వేగవంతం చేసింది. ఢిల్లీలో మకాం వేసిన తెలంగాణ బీజేపీ నేతలు డీకే అరుణ, చేరికల కమిటీ ఇన్?చార్జి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్? ఆధ్వర్యంలో తెలంగాణలోని పలువురు లీడర్లను ఆహ్వానిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే వ్యవహారంలో స్వామీజీలతో బేరసారాలు నడిపి అడ్డంగ బుక్కైన బీజేపీ.. ఇప్పుడు మరో కొత్త నాటకానికి తెరలేపినట్టు తెలుస్తోంది. ఈ మేరకు తెలంగాణలోని కాంగ్రెస్? పార్టీ నాయకును బీజేపీలో చేర్చుకునేందుకు కసరత్తు జరుగుతున్నట్టు సమాచారం. దీనికిగాను నియోజకవర్గ స్థాయి లీడర్లను ఆహ్వానిస్తూ ఢిల్లీలో మంతనాలు జరుగుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ముఖ్యనేతతో పాటు.. రంగారెడ్డి జిల్లాకు చెందిన కొంతమంది సీనియర్ల లీడర్లతో పాటు ఇద్దరు ఎమ్మెల్యలేను ఆహ్వానించినట్టు సమాచారం. బీజేపీలో చేరికల కోసం మంతనాలు జరపుతున్నట్టు తెలుస్తోంది. కాగా, కాంగ్రెస్? సీనియర్? నేత మర్రి శశిధర్?రెడ్డి బీజేపీ నేతలతో కలిసి ఢిల్లీలో కనిపించడం ఈ ప్రచారానికి బలం చేకూరుస్తోంది. కొంతకాలంగా కాంగ్రెస్? పార్టీ అధిష్ఠానం, తెలంగాణ లీడర్లపై మర్రి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన బీజేపీలో చేరడం ఖాయం అని ప్రచారం జరుగుతోంది. అయితే.. ఇదంతా వట్టిదేనని, తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఈటల రాజేందర్? ఖండించారు.

# భూ వివాదాల పరిష్కారానికి స్పెషల్ ప్రోగ్రామ్..

### రెవెన్యూ సదస్సులకు ప్రభుత్వం ప్లాన్



రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి ప్రజల ముందే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. భూ వివాద రహిత గ్రామాల ప్రకటనకు ప్రభుత్వ షెడ్యూల్ సిద్ధం చేస్తోంది. ధరణి పోర్టల్‌తో రాష్ట్రంలోని 98శాతం రెవెన్యూ సమస్యలు పరిష్కారమైనట్లు ప్రభుత్వం గుర్తించింది. కొన్ని సమస్యలు ఇంకా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 11.5లక్షల ఎకరాల్లోని వివాదాస్పద భూముల కష్టాలు తీరనున్నాయి. ఈ మేరకు ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. (వివరాలు 2లో..)

## నిమ్స్ విస్తరణకు రూ. 1,571 కోట్ల నిధులు కేటాయింపు



హైదరాబాద్ : తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల రోగులకు నిమ్స్ ఆస్పత్రి అత్యుత్తమ వైద్య సేవలందిస్తున్న విషయం విదితమే. ఈ ఆస్పత్రిలో ప్రతి రోజు కొన్ని వేల మంది వైద్యం చేయించుకుంటుంటారు. ఇటు రాష్ట్రంలోని నలుమూలల నుంచే కాకుండా, పొరుగు రాష్ట్రాల కోసం వైద్యానికి వస్తుంటారు. ఈ నేపథ్యంలో నిమ్స్ విస్తరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో నిమ్స్ విస్తరణకు రూ. 1,571 కోట్ల నిధులను కేటాయిస్తూ వైద్యారోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నిమ్స్ విస్తరణ ప్రాజెక్టుకు పరిపాలన అనుమతులను ప్రభుత్వం మంజూరు చేసింది.

ఆరోగ్య తెలంగాణ కోసం మరో ముందడుగు

నిమ్స్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,571 కోట్ల నిధులు కేటాయించడంపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు హరీశ్‌రావు ట్వీట్ చేశారు. ఆరోగ్య తెలంగాణ కోసం తీసుకుంటున్న చర్యల్లో ఈ నిర్ణయం మరో ముందడుగు అని పేర్కొన్నారు.

## రూ.750 కోట్ల ఫ్రాడ్..

### రొటో మ్యాక్ పెన్నుల కంపెనీపై సీబీఐ కేసు





ఢిల్లీ: రొటో మ్యాక్ పెన్నులు చాలా ఫేమస్. ఈ పెన్నులను తయారుచేసే కంపెనీ 'రొటో మ్యాక్ గ్లోబల్' పై సీబీఐ కేసు నమోదు చేసింది. ఆ కంపెనీ, దానిలోని డైరెక్టర్లు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకును దాదాపు రూ.750 కోట్ల మేర మోసం చేసినట్లు సీబీఐ అభియోగాలను దాఖలు చేసింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని ఏడు బ్యాంకుల కన్సార్టియానికి 'రొటో మ్యాక్ గ్లోబల్' కంపెనీ దాదాపు రూ.2,919 కోట్ల రుణ బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపింది. ఇందులో 23 శాతం లోన్స్ ను ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి కంపెనీ తీసుకుందని సీబీఐ పేర్కొంది. ఈనేపథ్యంలో కంపెనీ డైరెక్టర్లు సాధనా కొఠారి, రాహుల్ కొఠారి లపై ఐపీసీ 120బీ, 420 సెక్షన్లతో పాటు అవినీతి నిరోధక చట్టాల కింద కేసులు నమోదు చేశారు. (మిగతా 2లో..)

## కేసీఆర్‌నే పట్టించుకోలేదు...

## ఆయన బిడ్డని పట్టించుకుంటామా: బండి సంజయ్



హైదరాబాద్ :రాజకీయం కోసం కుటుంబ సభ్యులను కూడా వాడుకునే దుర్మార్గుడు కేసీఆర్ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. ఆయన ఢిల్లీలో బీజేపీ నేతల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని, ఇప్పుడు కేసీఆర్ బిడ్డను పార్టీలో చేర్చుకుంటమా అని ప్రశ్నించారు. ఫాం హౌస్ ఇష్యూతో సంబంధమున్న నలుగురు ఎమ్మెల్యేలు ఎంత భయపడుతున్నరో వాళ్ల మొఖాలు చూస్తేనే అర్థమైతుందని అన్నారు. సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలన్న డిమాండ్ ను కేసీఆర్ ఎందుకు పట్టించుకోవడంలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఆ నలుగురు ఎమ్మెల్యేలతో పాటు బ్రోకర్ల కాల్ లిస్ట్ తీస్తే కేసీఆర్ ఆడిన నాటకం నాటకం బయటపడ్తదని అన్నారు. ఇన్ని రోజులు గడిచినా ఆ నలుగురిని ఎందుకు బయటకు రానిస్తలేదో సమాధానం చెప్పాలని బండి డిమాండ్ చేశారు. కేసీఆర్ ముందస్తుకు వెళ్లడంలేదని చెప్తే ముందస్తుకు సిద్ధమవుతున్నట్లేనని బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి ఇజ్రాయెల్ టెక్నాలజీ ఉపయోగించి అందరి ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నడని ఆరోపించారు. కేసీఆర్ తాను ఇచ్చిన హామీలు ఎంత వరకు నెరవేర్చాడో ప్రజలకు ఎందుకు చెప్పడం లేదని బండి ప్రశ్నించారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ధైర్యంలేని దద్దమ్మలన్న బండి.. సమస్యలపై ప్రజలు నిలదీస్తుంటే కనీసం కేసీఆర్ కు చెప్పలేని స్థితిలో ఉన్నారని అన్నారు. బీజేపీ నేతలు టీఆర్ఎస్ లో చేరుతారంటూ సీఎం అబద్ధపు ప్రచారం చేస్తున్నారని బండి సంజయ్ మండిపడ్డారు. మునుగోడులో బీజేపీదే నైతిక విజయమని బండి సంజయ్ అన్నారు. బీజేపీ ఓటు బ్యాంకు 12,000 నుంచి 86,000లకు పెరిగిందని చెప్పారు. ఎమ్మెల్యేలు, మంత్రులు అందరూ రంగంలోకి దిగితేనే టీఆర్ఎస్ కేవలం 10,000 ఓట్ల మెజార్టీ వచ్చిందని సటైర్ వేశారు. కేసీఆర్ వ్యతిరేక శక్తులన్నీ కలిసి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని బండి సంజయ్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ సింగిల్?గా పోటీ చేస్తుందని.. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు.



# భూ వివాదాల పరిష్కారానికి స్పెషల్ ప్రోగ్రామ్..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్, : నిషేదిత జాబితాలోని పట్టా భూముల రికార్డుల సరిచేయడం, భూ యాజమాన్య హక్కుల చట్టంలో నమోదు సందర్భంగా పట్టా భూముల నేచర్ మార్పు, మిగులు భూములు, ఇనాం, వక్ఫ్, ఓఆర్సీ సమస్యల వంటి వాటిని సీసీఎల్ఏ డైరెక్టర్ రజత్‌కుమార్ షైనీ నేతృత్వంలో విస్తృతంగా కసరత్తు చేస్తున్నారు. ఈ కసరత్తు పూర్తయిన వెంటనే రెవెన్యూ బృందాలను ఏర్పాటు చేసి గ్రామాల్లోకి పంపనున్నారు. తాజాగా నిషేదిత భూముల జాబితా క్లీయరెన్స్‌లో ప్రభుత్వం వేగం పెంచింది. అన్ని జిల్లాల కలెక్టర్లు తమవద్ద ఉన్న ధరణి రికార్డులలోని జాబితాను మండల తహశీల్దార్‌లకు పంపించి వివరాలు తెప్పించుకున్నారు.

ఈ రికార్డులను సీసీఎల్ఏకు చేరవేసి సుమోటాగా పరిష్కరిస్తున్నారు. ఇలా పాస్ పుస్తకాలు జారీ అయినప్పటికీ నిషేదిత జాబితాలో ఉన్నవాటినే పంపించగా, వీటికి కూడా కొందరు క్లీయరెన్స్ కోరుతూ దరఖాస్తులు చేయలేదు. దీంతో స్వతహాగా ప్రభుత్వమే క్లీయర్ చేయాలని నిర్ణయించడంతో ఈ పని వేగంగా జరుగుతోంది. ఇంకా డిజిటల్ సిగ్నేచర్ కాని, పాస్ పుస్తకాలు జారీ కాని భూములపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఇలా 11 లక్షల ఎకరాల భూములకు హక్కులులేవని పాస్ పుస్తకాలు నిరాకరించిన హక్కుల కల్పన దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేస్తోంది. ఇంకా మరో 3.5లక్షల మందికి పెండింగఖ పాస్ పుస్తకాల జారీతోపాటు 2.5లక్షల మంది రైతులకు చెందిన రికార్డుల తప్పుల సరిజేత దిశగా యోచిస్తోంది.

ధరణిలో సమస్యల పరిష్కారం దిశగా సబ్ కమిటీ కీలక నివేదికను సిద్ధం చేసింది. పలు అంశాలతో కూడిన సిఫార్సులను సిద్ధం చేసి పలు రకాల సమస్యలకు పరిష్కారమార్గాలుగా కీలక ప్రతిపాదనలు రూపొందించింది. ఈ నేపథ్యంలో టీఎం 33 మ్యాడ్యూల్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఈ దరఖాస్తుల ప్రక్రియ నోటీసుల జారీ పురోగతిలో ఉంది.

ప్రధానంగా పేరులో మార్పులు, చేర్పులు, విస్తీర్ణంలో మార్పులు, సర్వే నెంబర్ తొలగింపు, ఎన్వోసి, ఓఆర్సీ, 38ఈ, 13బి, సర్వే నెంబర్‌ను భిన్నమైన ఖాతాలకు మళ్లించడం, అసైన్డ్ భూములను పట్టాభూములుగా రికార్డుల మార్పు, ల్యాండ్ నేచర్, ల్యాండ్ టైప్ మార్చడం, మిస్సింగ్ నెంబర్, కొత సర్వే నెంబర్‌ను సృష్టించడం, కొత్త ఖాతా సృష్టి, లావాదేవి నిలుపుదల, ఖాతాల విలీనం వంటి వాటిపై స్పష్టత రావడంతో మెజారిటీ సమస్యలు పరిష్కారమవుతున్నాయి. ఇంకా కొన్ని భూసేకరణలో భాగంగా ప్రభుత్వం సేకరించిన భూముల సర్వే నెంబర్లలలోని మొత్తం పట్టా భూములను నిషేదిత జాబితాలో చేర్చడం, కోర్టు కేసులు, ఇతర వివాదాలున్న సర్వే నెంబర్లను ఈ జాబితాలో ఉంచడం, వివిధ కారణాలతో రాష్ట్రవ్యాప్తంగా ధరణి పోర్టల్‌లో కొన్ని సర్వే నెంబర్లలోని భూములు నమోదు కాలేదు. ఈ మిస్సింగ్ డేటాను సేత్వార్, ఖాస్రా పహాణీలో ఉన్న విస్తీర్ణం కంటే తక్కువగా ఉండే వాటి నమోదుకు అవకాశం కల్పించి ఆయా రైతులు రైతుబంధు, రైతు భీమా పథకాలకు అర్హులుగా మార్చాలని ప్రయత్నిస్తోంది. నాలా మార్పిడితో రైతులు ప్రభుత్వ పథకాలకు దూరమవుతారని, ఈ భూములను అమ్ముకునేందుకు, బ్యాంకులలో తనఖా పెట్టేందుకు అవకాశం లేకుండా పోయింది. వ్యవసాయేతర భూమిగా నమోదైన వ్యవసాయ భూమిని భూమి వర్గీకరణ మార్పుకు అవకాశం కల్పించి రైతులకు పాస్ పుస్తకాల అందజేత వంటి పరిష్కారాలను యోచిస్తున్నారు. గజాలలో ఉన్న భూములకు కూడా మ్యుటేషన్ అవకాశం కల్పించాలని, ప్రభుత్వ అసైన్డ్ భూముల విషయంలో అమ్మకాలు, కొనుగోలు మినహా మిగతా వ్యవహారాలకు అవకాశం కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. అదనంగా డిజిటల్ సంతకాలు, తప్పుల సవరణలకు అవకాశం కల్పించాలని కూడా సిఫార్సులు చేయనున్నారు. నిషేదిత భూముల జాబితాను సబ్ డివిజన్ నెంబర్ల ఆధారంగా తిరిగి నమోదు చేయాలని, సంబంధంలేని మిగతా భూములను జాబితానుండి తొలగించనున్నారు. స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీతో క్రయవిక్రయదారులకు అవకాశం ఇచ్చే దిశగా యోచిస్తున్నారు. సర్వే నెంబర్ విస్తీర్ణంలో మార్పులకు, ఆధార్‌కు బదులుగా సంస్థ పాన్ కార్డుతో రిజిస్ట్రేషన్లకు అవకాశం పరిశీలిస్తున్నారు. తిరస్కరించిన మ్యుటేషన్ దరఖాస్తులకు మళ్లి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు అమలులోకి తేనున్నారు. సంస్థ భాగస్వాముల రిజిస్ట్రేషన్‌లో సీఐఎన్ బదులుగా పాన్ నెంబర్‌ను అనుమతించేందుకు ప్రయత్నిస్తున్నారు.

# రూ.750 కోట్ల ఫ్రాడ్..

(మొదటి పేజీ తరువాయి)

**రూ.26వేల కోట్ల సేల్స్ కేవలం వారికేనట..**

2012 జూన్ 28న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ఈ కంపెనీకి రూ.500 కోట్ల విలువైన నాన్ ఫండ్ బేస్డ్ క్రెడిట్ లిమిట్ ను మంజూరు చేసింది. అయితే ఆ నిధులను వినియోగించుకొని తిరిగి బ్యాంకుకు చెల్లించకపోవడంతో.. 2016 జూన్ 30న ఆ అకౌంట్ ను నిరర్ధక ఆస్తి (ఎన్పీఏ) గా ప్రకటించారు. కంపెనీకి చెందిన విదేశీ వ్యాపార లావాదేవీల అవసరాల నిమిత్తం తాము రూ.743 కోట్ల విలువ చేసే 11 లెటర్స్ ఆఫ్ క్రెడిట్ (ఎల్సీ)ను జారీ చేశామని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు తెలిపింది. ఇంకా రూ.750 కోట్ల రుణబకాయిలను రొటో మ్యాక్ గ్లోబల్ కంపెనీ తమకు చెల్లించాల్సి ఉందని బ్యాంకు వివరించింది. కంపెనీ జరిపిన మొత్తం సేల్స్ లో 92 శాతం (రూ.26,143 కోట్లు) ఒకే వ్యక్తికి చెందిన వ్యాపార సంస్థలోని నాలుగు వేర్వేరు టీమ్ లకు జరిపినట్లు సీబీఐ తెలిపింది.

**రొటో మ్యాక్ ప్రస్థానం ఇదీ..**

రొటో మ్యాక్ కంపెనీ అధినేత విక్రమ్ కొఠారి. ఆయన 1992లో ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ కేంద్రంగా రొటో మ్యాక్ పెన్నుల ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి సెన్సేషన్ క్రియేట్ చేశారు. విక్రమ్ తండ్రి మాన్సుక్‌భాయ్ గుజరాత్ నుంచి కాన్పూర్ కు వలస వచ్చి.. దుకాణాలకు కొబ్బరి నూనె సరఫరా చేసే వ్యాపారం చేసేవారు. 1973 నుంచి పాన్ పరాగ్ పాన్ మసాలా అమ్మకాలతో బడా వ్యాపారిగా ఎదిగారు. మొదట్లో విక్రమ్ తన సోదరుడితో కలిసి పాన్ పరాగ్ వ్యాపారాన్ని చూసుకునేవారు. ఒకానొక టైంలో అప్పటి ప్రధాని చేతుల మీదుగా బెస్ట్ ఎక్స్‌పోర్టర్ అవార్డును కూడా విక్రమ్ కొఠారి అందుకున్నారు. అయితే కుటుంబ విభేదాలతో విక్రమ్ కొఠారి రొటొమాక్ కంపెనీ వ్యవహారాలకే పరిమితం అయ్యారు.

# రైతు కష్టజీవుడు నీతిమంతుడు అందరికీ ఆదర్శప్రాయుడు

## రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వికారాబాద్ బ్యూరో 16 నవంబర్ ప్రజా పాలన : ప్రతి రైతు నీతిమంతుడు, కష్టజీవి అని రాష్ట్ర వ్యవసాయ, సహకార మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు. బుధవారం వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో రెండు కోట్ల రెండు లక్షల వ్యయంతో చేపట్టిన వివిధ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్ , మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ముద్ద దీప, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి 20 వాణిజ్య దుకాణాల సముదాయానికి, మరుగుదొడ్ల నిర్మాణానికి, నూతన కవర్ షెడ్ ఏర్పాటు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు గావించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.. రైతుల శ్రేయస్సు కోసం, రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. గతంలో రైతులు సేద్యం చేసుకోవడానికి అప్పులు చేసేవారని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నాక ప్రభుత్వం రైతు బంధు పథకం కింద పెట్టుబడికి ఆర్థిక సహాయం అందజేస్తుందని ఆయన అన్నారు. వికారాబాద్ జిల్లాలో 9 లక్షల వ్యవసాయ భూమి కలిగిన రైతులందరికీ 9 విడతలుగా 2210 కోట్ల రూపాయలను రైతుబంధు కింద అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.

జిల్లాకు ఉద్యానవన కళాశాల :

ఉద్యానవన సాంకేతిక విద్య కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి అన్నారు. వికారాబాద్ ప్రాంతము వైవిధ్యమైన పంటలు పండించే అవకాశమున్న ప్రాంతమని, కళాశాల ఏర్పాటు చేసినట్లయితే చదువుకున్న యువత కళాశాల విద్యనిభ్యసించి నూతన సాంకేతికతతో ఉద్యానవన పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంటుందని మంత్రి అన్నారు. నూతన మార్కెట్ యార్డ్ నిర్మాణానికి స్థలాన్ని గుర్తించాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న మార్కెట్ యార్డు స్థలం తక్కువగా ఉన్నందున రైతులకు ఇబ్బంది కరంగా ఉందని ప్రజా ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకురాగా.. దీనిపై మంత్రి స్పందిస్తూ నూతన మార్కెట్ యాడ్ నిమిత్తం 20 ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ స్థలాన్ని గుర్తించి నివేదికలు సమర్పించాలని ఆయన తెలిపారు. రైతులు తమ పండించిన పంటను నిల్వ చేసేందుకు వీలుగా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణాల నిమిత్తం ఆ ప్రతిపాదన సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం వెనుకడుగు వేసినందున రాష్ట్ర ప్రభుత్వం పండించిన పంటకు గిట్టుబాటు ధరను కల్పిస్తూ రైతులను ఆదుకుంటుందని ఆయన అన్నారు. సమావేశం అనంతరం రైతులకు ఆసరా పింఛన్ల మంజూరు పత్రాలను మంత్రి చేతుల మీదుగా అందించారు. అంతకుముందు మంత్రి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ , ఎంపీపీ చంద్రకళ, రైతుబంధు అధ్యక్షులు రామ్ రెడ్డి , గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ ఉపసంచాలకులు పద్మ హర్ష , జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, ఎంపీటీసీలు సర్పంచులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే యాదయ్యను అడ్డుకున్న అల్లావాడ గ్రామస్తులు






చేవెళ్ల నవంబర్ 16 (ప్రజాపాలన):-చేవెళ్ల మండల కేంద్రంలోని అల్లవాడ గ్రామంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య ను గ్రామస్తులు అడ్డుకున్నారు. శుభోదయం కార్యక్రమంలో భాగంగా పామేన జాలగూడా అల్లవాడ గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే కాలే యాదయ్యను ప్రజలు అడ్డుకున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలకు 18 లక్షల రూపాయలు విడుదల చేయలేదని,తమ ఊరికి ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. అండర్ డ్రైనేజ్ లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని, తమ ఇళ్ల మధ్యలో నుంచి పారుతున్న మురికి నీటి వాసన భరించలేక సొంత డబ్బులతో అండర్ డ్రైనేజీ వేసుకున్నామని అన్నారు.సిసి రోడ్లు లేక. ఇబ్బంది పడుతున్నామని తెలుపగ, ఎలక్ట్రిసిటీ (కరెంటు) సమస్యలపై రైతులు తీవ్ర ఇబ్బందులు ఉన్నామని,సంబంధిత అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా పరిష్కారం లేదన్నారు. ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలలి డిమాండ్ చేశారు. యువకులు క్రీడా పై ఆసక్తితో 60 వేల రూపాయల. క్రికెట్ కిట్టు కోన్నామని, క్రీడా ప్రాంగణము లేక తీవ్ర నిరాశకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే కాలె యాదయ్య ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలకు నిధులు రాకపోవడం వాస్తవమేనన్నారు. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యల గూర్చి సంబంధిత అధికారులను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అల్లవాడ గ్రామంలో సిసి రోడ్ల సమస్యల పరిష్కారం కై తక్షణమే నిధులు విడుదల చేస్తామన్నారు. క్రీడా ప్రాంగణం కొరకు సంబంధిత ఎంపీడీవో అధికారిని తక్షణమే ఏర్పాటు చేయాలని సూచించారు. సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు మూడు లక్షలు ప్రభుత్వం నుంచి విడుదల చేస్తామన్నారు.అనంతరం పామేన, జాలగూడ గ్రామంలో శుభోదయం కార్యక్రమం కొనసాగించారు. జడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి ఎంపీపీ మల్ గారి విజయలక్ష్మి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దోల ప్రభాకర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు షేరి శివారెడ్డి, వైస్ ఎంపీపీ కర్ణ శివప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట రంగారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు ప్రజలతో స్నేహితులుగా ఉండాలి: ఏసిపి ఎడ్ల మహేష్



బెల్లంపల్లి నవంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి: పోసి పోలీసులు ప్రజలతో ఎల్లప్పుడూ స్నేహితుల్లాగ ఉండాలని ఎల్లంపల్లి ఏసిపి మహేష్ అన్నారు. బెల్లంపల్లి పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని నెన్నేల, బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ లను వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం తనిఖీ చేశారు.గౌరవ వందనాన్ని స్వీకరించి, పరిసరాలను పరిశీలించిన అనంతరం ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు, పోలీసులు ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహిస్తు, క్రమ శిక్షణ కలిగివుండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వ కంగా మాట్లాడాలని, వారు తీసుకొచ్చి ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చూడాలని , గ్రామ పోలీస్ అధికారులు వారికి కేటాయించిన గ్రామాల్లోకి వెళ్లి, ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ పై అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీస్ సిబ్బంది తమ సర్వీస్ కు సంబంధించి ఏలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనకు తెలుపవచ్చని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి అపరిష్కృతంగా ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకొని, వెంటనే కేసులను పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాల నివారణ గురించి నిఘా ఏర్పాటు చేయాలని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ఆకస్మిక వాహనాల తనిఖీలు నిర్వహించాలని అన్నారు. దొంగతనాలు నిర్మూలన గురించి గ్రామాలలో, దుకాణాల్లో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్టేషన్ల ఇంప్లిమెంటేషన్ లో భాగంగా నేన్నల్, బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్లను ఆధునికరించి, ఆహ్లాదకర వాతావరణం కల్పించిన సీఐ కోట బాబు రావు, ఎస్ఐ రాజశేఖర్, ఆంజనేయుల్లను ఆయన అభినందించారు. అనంతరం అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ బాబు రావు, నేన్నల్ ఎస్సై రాజ్ శేఖర్ ,బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సై ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ నవీన్‌ను పరామర్శించిన సీఎల్పీ నేత భట్టి



పాలేరు నవంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి నేలకొండపల్లి :ఇటీవల మాతృవియోగం కు గురైన నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్ బుధవారం సీఎల్పీ నేత, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క పరామర్శించారు. అన్నపూర్ణమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎంపీటీసీలు బొడ్డు బొందయ్య, దోసపాటి కల్పన, మాజీ జడ్పీటీసీ మీసా ముత్తయ్య, సొసైటీ అధ్యక్షుడు గూడవల్లి రాంబ్రహ్మం, నాయకులు లక్కం కొండలు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, కుక్కల హనుమంతరావు, సూరేపల్లి రవి, వడ్డె

## నటుడు కృష్ణ మరణం చిత్ర పరిశ్రమకు తీరని లోటు

### ఆల్ ఇండియా కృష్ణ మహేష్ యువసేన



బెల్లంపల్లి నవంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి: తెలుగు చలన చిత్ర సూపర్ స్టార్ నట శేఖర కృష్ణ గుండె పోటుతో మరణించడం తెలుగు చలన చిత్ర పరిశ్రమకు తీరని లోటని, అల్ ఇండియా కృష్ణ, మహేష్, సేన చైర్మన్ దిద్ది రాంబాబు, కార్యదర్శి ఖాదర్ గోరి, మరియు సేన కేంద్ర కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ లు మంగళవారం ఒక ప్రకటన లో సంతాపం వ్యక్తం చేశారు.నేడు పాన్ ఇండియా సినిమా లంటూ రికార్డులు పై రికార్డులు పొందుతున్న సినిమాలకు సమాంతరంగా, సూపర్ స్టార్ కృష్ణ 1986లోనే హిందీ, తెలుగు, మలయాళం, తమిళ్, కన్నడ, భాషల్లో పాన్ ఇండియా లెవల్ కు మించి సినిమాలు తీశారనీ, 1970లో మోస గాళ్ళకు మోసగాడు పేరున తొలి కౌబోయ్ సినిమా తీశారని, ఇంగ్లీష్ భాషలో ది ట్రెస్స ర్ హంట్ పేరున తొలిసారిగా ఇంగ్లిష్ భాషలో డబ్బింగ్ చేశారని, మొట్టమొదటిగా సినిమా స్కోఫ్ రంగుల చిత్రం సింహాసనం చిత్రం ను సిక్సు ట్రాక్ లెవెల్లో సినిమా నిర్మించిన నాల్గు సార్లు సూపర్ స్టార్ గా, పద్మశ్రీ, పద్మభూషన్, బిరుదు పొందాడని అన్నారు. కృష్ణ అభిమానులు గా అశృనివాలులు ఘటిస్టున్నామని, తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్ ఇండియా కృష్ణ మహేష్ సేన సభ్యులు అసలఅంజయ్య, కొత్త పల్లి రవీంద్ర, సోల్లెటి రాజి రెడ్డీ, శ్రీనివాస్ రెడ్డి, ఆడెపు రవి, దాసరి శ్రీరాములు , హమీద్, కొత్త పల్లి కృష్ణ, లు పాల్గొని ప్రగాఢ సంతాపము వ్యక్తం చేశారు.

## మండ్రాజుపల్లి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు






పాలేరు నవంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి : నేలకొండపల్లిప్రభుత్వ పథకాల అమలు గురించి తెలుసుకునేందుకు ఢిల్లీ నుంచి వచ్చిన పార్లమెంట్ లోని సెక్రటేరియట్ కు అసిస్టెంట్ సెక్షన్ అధికారులు మండలంలోని మండ్రాజుపల్లి లో క్షేత్ర స్థాయిలో పర్యటించారు. మూడో రోజు బుధవారం కేంద్ర అధికారుల బృందం మిధినుర్మాన్, ఫ్లయిస్సింగ్, రవిష్కుమార్, తేజేందర్ సింగ్ లు విస్తుతంగా పర్యటించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల పై ప్రజల నుంచి తెలుసుకునేందుకు ప్రత్యేక రచ్చబండ కార్యక్రమం ను నిర్వహించారు. ప్రజలను పలు పథకాల గురించి అడిగారు. పథకాల అమలు తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అంగన్వాడీ, పాఠశాలకు సందర్శించి విద్య .. గురించి తెలుసుకున్నారు. గ్రామంలో పలు వీధుల్లో పర్యటించి ప్రజల నుంచి పలు అంశాల పై వివరాలు తెలుసుకున్నారు. సాగు నీటి వనరులుతెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పంట కాలువ లను పరిశీలించారు.అక్కడే ఉన్న రైతులతో మాట్లాడారు. సంబంధిత అధికారులతోచర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె. జమలారెడ్డి, మండలపంచాయతీ అధికారి సిహెచ్.శివ, చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్, ఎంపీపీ వజ్జా రమ్య, సర్పంచ్ నెల్లూరి అనురాధ,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సృజనాత్మకతను వెలిగి తీసే విధంగాఈ కాంపిటేషన్



బోనకల్ ,నవంబర్16 ప్రజా పాలన ప్రతినిధి: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎఫర్ట్ సంస్థ సహకారంతో మండలంలో ఉన్న పది హైస్కూల్ ల నందు బాలల దినోత్సవ సందర్భంగా ఆర్ట్, క్రాఫ్ట్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ప్రతీ హైస్కూల్ నందు జరిపిన బాలల దినోత్సవం వేడుకల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో సృజనాత్మకతను వెలికి తీసే విధంగా బాలల హక్కులు పై ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ కాంపిటీషన్ నిర్వహించారు. గీసిన షీట్లను స్కూల్లోని ఒక రూమ్ లో చైల్డ్ రైట్స్ కార్నర్ గా తయారుచేసి పిల్లలు గీసిన డ్రాయింగ్ లను సందర్శించే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ డ్రాయింగ్స్ పక్కనే ఒక చార్ట్ ను అంటించి ఆ చార్ట్ పై వచ్చిన అతిధుల యొక్క సంతకాలను పిల్లల యొక్క సంతకాలను సేకరించి పిల్లలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ విధంగా ప్రతి స్కూలు నుండి మొదటి , రెండవ డ్రాయింగ్ లను సెలెక్ట్ చేయడం జరిగింది. ఈ విధంగా సెలెక్ట్ చేసిన వారందరికి కలిపి మండల స్థాయి ఆర్ట్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో "మై డ్రీమ్స్ స్కూల్" అనే కాన్సెప్ట్ తో పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా కాంపిటీషన్ నిర్వహించి పిల్లలకు ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ కుమార్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క బాల బాలికలందరికి కన్సోలేషన్ బహుమతులను అతిథులతో అందజేశారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ తమ సంస్థ క్రై సంస్థ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో బాలల హక్కుల కోసం కృషి చేస్తూ, గ్రామ స్థాయిలోని కమ్యూనిటీలతో పనిచేస్తుందని తెలిపారు.

ఈ కమ్యూనిటీల ద్వారా పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనిచేస్తూ, అదేవిధంగా గ్రామస్థాయిలోని పంచాయతీరాజ్ ఇన్స్టిట్యూషన్ల వారితో కలిసి గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి పిల్లల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి తమ సంస్థ పాటుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముష్టికుంట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు చలపతి రావు , మోటమర్రి పాఠశాల గణిత ఉపాధ్యాయులు రాంబాబు , రావినూతల, ఆళ్ళపాడు ప్రాథమిక పాఠశాల పీఈటి టీచర్లు నాగేశ్వరరావు, మాధవరావు తో పాటుగా ఎఫర్ట్ సంస్థ సభ్యులు సురేష్, సాయి, అరుణకుమారి, స్వాతి, లాల్ బి, గురవమ్మ, మౌనిక, బుజ్జి, రాణి, నరసమ్మ, పద్మకళ తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములపై గ్రామ సభ నిర్వహించిన సర్పంచ్



జన్నారం, నవంబర్ 16, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లోని పోన్కల్ గ్రామపంచాయతీ పరిధిలో గల పుట్టిగూడెంలో పోడుభూములపై గ్రామసభ నిర్వహించడం జరిగిందని పోన్కల్ సర్పంచ్ జక్కు భూమేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామలలో పోడు భూములపై గ్రామ సభలు సంబంధిత గ్రామపంచాయతీలోనే హాబిటిషన్ వారిగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఈవో, గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్, ఎఫ్ బి ఓ బేగ్, ఎఫ్ ఆర్ సి కమిటీ, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం గ్రామ కమిటీ ఎన్నిక



అశ్వాపురం (ప్రజా పాలన.):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ రేగా కాంతారావు ఆదేశాల మేరకు.... అశ్వాపురం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో....మండల ముస్లిం అధ్యక్షులు .నయిామ్ గ అధ్యక్షతన....మండల పరిధిలో ఉన్న వెంకటాపురం గ్రామ పంచాయతీ సాయిబుల గుంపు నందు ముస్లిం మైనారిటీ గ్రామ కమిటీ ఎన్నుకోవడం. జరిగినది. ఈ కార్యక్రమంలో అశ్వాపురం జడ్పిటిసి సూదిరెడ్డి సులక్షణ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,నియోజకవర్గ ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్,తుమ్మలచెరువు ఎంపీటీసీ తాటి పూజిత,వెంకటాపురం సర్పంచ్ మడకం సాదు,మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ,యువజన నాయకులు ఐతం సత్యనారాయణ,జూపెల్లి కిరణ్, సయ్యద్ బజిబాబా,మర్రి రాంబాబు,కరకాపల్లి డేవిడ్, జిలాని,మేకల భాస్కర్,గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మొండికుంట గ్రామంలో కార్గో సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్



అశ్వాపురం ( ప్రజా పాలన. ):అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామంలో మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో కార్గో పార్సిల్ సెంటర్ ను మణుగూరు డిపో మేనేజర్ శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా డి.ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ మొండికుంట గ్రామమలో నిధాన పల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో నూతనంగా కార్గో సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని ఇక్కడి ప్రజలు కార్గో సర్వీస్ ఉపయోగించుకోవాలంటే అశ్వా పురం, మణుగూరు వరకు రావాల్సి ఉండేదని, ఇకనుంచి అటువంటి ఇబ్బంది లేకుండా మొండికుంట గ్రామంలో కార్గో సర్వీస్ సెంటర్ ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారుఈ అవకాశంను ఆశ్వా పురం మండల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన అన్నారు.. ఇక్కడి నుండి ఆర్టీసీ ద్వారా తెలుగు రాష్టలలో ఎక్కడికైనా పార్శిల్ పంపించుకోవచ్చని , మీ పార్శీలు సురక్షితంగా గమ్యానికి చేరుస్తుందని ప్రతి ఒక్కరు ఈ సర్వీస్ ను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఎంపీటీసీ కమటం నరేష్,మణుగూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భూక్యా శ్రీనివాస్, కాసరబాధ రాములు, కార్గో ఆర్ఎంఈ వర్మ, కార్గో డిఎంఈ బుర్రి సైదులు, చెన్నూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అనునిత్యం ప్రజల కొరకు కార్యక్రమంలో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత రాకతో గణేష్ కాలనీకి మంచినీళ్లు



బూర్గంపాడు (ప్రజాపాలన.) బూర్గంపాడు మండలం సారపాక గణేష్ కాలనీకి మంచినీళ్లు రావడంతో అనునిత్యం ప్రజల కొరకు కార్యక్రమం ద్వారా జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత పర్యటనలో భాగంగా గణేష్ కాలనీకి గత కొంతకాలంగా మంచినీళ్లు రావడం లదని ప్రజలు చెప్పడంతో వారు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన గణేష్ కాలనీకి మంచినీళు వచ్చే విధంగా ఏర్పాటు చేసినందుకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. వీధి, గణేష్ కాలనీ, శివాలయం మా అందరికీ మంచి నీళ్లు వస్తున్నాయి. ఈ మంచినీళ్ల సమస్యకై ఇంతకాలం పోరాటం చేసి ఆ ప్రాబ్లం నీ సొల్యూషన్ చేసిన ఈవో .మహేష్ కి, జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత కు మరియు టిఆర్ఎస్ పార్టీ వారికి, యావన్మంది పంచాయతీ సిబ్బంది అందరికీ మా గణేష్ కాలనీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు మరియు అభినందనలు తెలియజేస్తున్నామని అక్కడి ప్రజలు తెలియజేశారు. నిజంగా అహర్నిశలు కష్టపడి ప్రాబ్లం ఎక్కడుందో రెట్టిపై చేయడానికి మీరు పడ్డ కష్టం ఎంత ప్రశంసించినా తక్కువే.... ప్రభుత్వ అధికారుల మరియు సారపాక పంచాయతీ యావన్మంది కార్మిక సిబ్బంది సహెూదరులందరికీ ప్రజానీకానికి మా మరొక్క మారు ప్రత్యేక అభినందనలు మరియు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## ధరణి పోర్టల్ ఒక భూటకం: టిపిసిసి రాష్ట్ర నాయకుడు అద్దంకి దయాకర్



వికారాబాద్ బ్యూరో 16 నవంబర్ ప్రజా పాలన : ధరణి పోర్టల్ ఒక బూటకమని రైతుల భూములను దోచుకునే దొంగ పథకమని టిపిసిసి రాష్ట్ర నాయకుడు అద్దంకి దయాకర్ ఘాటుగా విమర్శించారు. బుధవారం వికారాబాద్ బండల కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం ముందు భాగంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి ధారూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో ధరణి పోర్టల్ పై నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటెండర్ స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారి వరకు లంచాలు ఏ విధంగా వసూలు చేయాలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యక్షంగా నేర్పుతున్నదని విమర్శించారు. పేదల భూములను లాక్కునేందుకే ధరణి పోటలను తెచ్చారని ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు ప్రభుత్వ భూములను పంచి వారిని ఆదుకున్నదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పేదల భూములను లాక్కునేందుకే ధరణి పోటలను తెచ్చారని విమర్శించారు. అర ఎకరం ఉన్న ఒక గుంట భూమి ఉన్న పేద రైతుల పొట్ట కొట్టేందుకే ధరణి పోర్టల్ ను సీఎం కేసీఆర్ కుటుంబం లబ్ధి పొందేందుకు తెచ్చారు అని అన్నారు. జిల్లా స్థాయి అధికారి భూ సమస్యలను పరిష్కరించేందుకు ఏరియాను బట్టి మామూల్లు వసూలు చేసేందుకు ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. రైతులకు పాసుబుక్కులు ఉన్నా ధరణి పోటల్లో చూపెట్టడం లేదని వివరించారు. గతంలో రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఉన్న నేడు అవి చెల్లదివిగా మారాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు అనంతరెడ్డి వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ చాపల రఘుపతి రెడ్డి చాపల శ్రీనివాస్ ముదిరాజ్ వివిధ మండలాల చెందిన కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరి పంట కోత ప్రయోగాన్ని పరిశీలించిన జిల్లా గణాంక శాఖ అధికారి నిరంజన్ రావు



వికారాబాద్ బ్యూరో 16 నవంబర్ ప్రజా పాలన : పంటల ఉత్పాదకత, ఉత్పత్తిని ముందస్తు అంచనాలు వేసేందుకు వీలుగా పంట కోత ప్రయోగాలు చేపడుతున్నట్లు జిల్లా గణాంక శాఖ అధికారి నిరంజన్ రావు తెలిపారు. బుధవారం దౌల్తాబాద్ మండలం కుప్పగిరి గ్రామంలో వరి పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 5/5 సైజు మడిలో పంట కోత తీయగా 17 కిలో 50 గ్రాముల వరి దిగుబడి వచ్చినట్లు ఆయన తెలిపారు. అర్థ గణాంక శాఖ జాయింట్ డైరెక్టర్ సౌమ్య తో పాటు అర్థగణాంక శాఖ అధికారులు రంగారావు, సరస్వతి సిబ్బందితో కలిసి కొడంగల్ తహసిల్దార్ కార్యాలయంలోని వర్షపాత నమోదు కేంద్రాన్ని తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. రావులపల్లి గ్రామంలోని రైస్ మిల్లును ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని తెలిపారు. అనంతరం పూడూరు మండలం తిరుమలాపూర్ గ్రామంలో సామాజిక, ఆర్థిక సర్వేను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సర్వేలో ఎంపికైన కుటుంబాల వివరాలను సేకరించామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా డిప్యూటీ గణాంక శాఖ అధికారి రఘురాం డివిజనల్ డిప్యూటీ గణాంకాల అధికారి రాములు, రాజేందర్ రెడ్డి, కొడంగల్ ఎంపీఎస్ఓ శ్రీనివాస్ వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ లు, రైతులు పాల్గొన్నారు.

## కవి రాధాకృష్ణ చారి కి అరుదైన అవకాశం

### కవి సమ్మేళనంలో అవార్డు




ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 14 (ప్రజాపాలన,ప్రతినిధి) : ప్రముఖ కవి యాకుబ్ స్థాపించిన కవి సంగమం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నలుగురు కవులకు రొట్టె మాకు రేవు అవార్డులను ప్రధానం చేస్తున్న సందర్భంగా రొట్టె మాకరేవు 2022 సంవత్సరం అవార్డుల ప్రధానోత్సవం సభను హైదరాబాద్ మలక్ పేట లోని ముంతాజ్ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 12 మంది కవులు కవి సమ్మేళనంలో పాల్గొన్న గా జిల్లా కేంద్రానికి చెందిన కవి, రచయిత, జర్నలిస్ట్, ఆసిఫాబాద్ కవుల సంఘం ప్రధాన కార్యదర్శి, చిలుకూరి రాధాకృష్ణ చారి కవి సమ్మేళనంలో పాల్గొని ప్రముఖులచే ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి శివారెడ్డి, ఆశారాజు, శిల లొలిత, మెర్సి మార్గరెట్ నాగేశ్వరం శంకరం, అన్వర్, వహీద్, నరేష్, తంగెళ్ల గోపాల్, టీవీ నటులు చిత్రలేఖన తదితరులు పాల్గొన్నారు.

## అత్యున్నత న్యాయస్థానం బలహీన వర్గాలకు అన్యాయం చేసింది: మాజీ ఎమ్మెల్యే అమ్రాజుల శ్రీదేవి



బెల్లంపల్లి నవంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి: దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు, అన్యాయమైన తీర్పులు ఇచ్చి సామాన్యులైన బలహీన వర్గాల వారికి తీరని అన్యాయం చేసిందని, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే ఆమ్రాజుల శ్రీదేవి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం పత్రికలకు ప్రకటన విడుదల చేశారు,దేశంలో పది శాతం కూడా లేని అగ్రవర్ణాల వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పించడం విచారకరమని, ముఖ్యంగా బహుజనులు అయిన ప్రజాప్రతినిధులు సైతం కళ్ళుమూసుకొని పార్లమెంట్లో ఈ డబ్ల్యు ఎస్ బిల్లు కు మద్దతు తెలియజేసి తమ జాతిప్రయోజనలను దెబ్బతీయడం దురదృష్టకరమని అన్నారు, పది శాతం కూడా జనాభా లేని అగ్రవర్ణాల వారికి పది శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తే మరి డెబ్బై శాతం జనాభా కలిగిన, వెనుకబడిన కులాల వారికి ఏమి ఇస్తారనీ ఆమె ప్రశ్నించింది. వందల సంవత్సరాలుగా అగ్రవర్ణాల దోపిడీకి గురై, అనగదొక్కబడి ఇప్పటికీ కనీస వసతులకు నోచుకోని నిరుపేదలకు ఏ చట్టాలు కోర్టులు న్యాయం చేస్తాయనీ, ఇప్పటికైనా బహుజన నాయకులు, ప్రజా ప్రతినిధులు కళ్ళు తెరిచి ఈ నిరంకుశ, నియంతృత్వ, న్యాయ వ్యవస్థ తీర్పు కు వ్యతిరేకంగా ఉద్యమించాలనీ ఆమె అన్నారు. బహుజనులు అయిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమ కార్యాచరణ కు సిద్ధం కావాలని ఆమె విజ్ఞప్తి చేసింది.


స్నేహ మ్యూచువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ త్రిఫ్ట్ మరియు క్రెడిట్ సొసైటి లిమిటెడ్.

PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 20 YEARS CELEBRATIONS

(రిజిష్టర్.నెం.Regd.No. AMC/GNT/DCO/2015/3231 )

ఆఫీస్ అడ్రస్సు: Opp S.B.I. ATM కసుకర్రు రోడ్ - పొన్నూరు

ఫోన్ : 08643 -244255

స్నేహ 21 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా

స్నేహ పెన్షన్ స్కీమ్

సభ్యులు ఈ సువర్ణవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.

ప్రతి నెల వడ్డీ మీరు పొందగోరినట్లయితే ప్రతి

| | |
|---|---|
| 1,00,000/- | 875/- |
| 5,00,000/- | 4375/- |
| 10,00,000/- | 8750/- |

గుణిజాలలో వడ్డీ పొందవచ్చు

చొప్పన ప్రతి నెల పొందగలరు.

గమనిక : మీ డిపాజిట్ 3 సం॥ కనీస వ్యవధిగా ఉంచినట్లయితే పై వడ్డీ రేట్లు వర్తిస్తాయి

మీ డిపాజిట్ 3సం॥ కాలవ్యవధికి 10.5% వడ్డీ ఇస్తున్నాం.

Sn.K. వరప్రసాదరావు స్నేహ క్లబ్ డిప్యూటీ గవర్నర్-బాపట్ల సెల్ : 9440320562

Sn.K. రవికుమార్, Retired DSP, Guntur. సెల్ : 8247480974

Sn.Y. భూపతిరావు స్నేహ క్లబ్ ప్రెసిడెంట్ - కర్లపాలేం సెల్ : 7893413727

Sn.A. శ్రీధర్ డైరెక్టర్ అంబేద్కర్ టి.వి. - తెనాలి. సెల్ : 9491664469

Sn.K. వంశీ మేనేజర్ (అకౌంట్స్) సెల్ : 7660003989

Sn.P. ప్రకాశం అడ్మిన్ సెల్ : 8639287100

Opp S.B.I. ATM కసుకర్రు రోడ్ - పొన్నూరు, ఫోన్ : 08643 - 244255

# ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 17, నవంబరు 2022


## సీమ సంఘాల కింకర్తవ్యం?

సదా బలి పశువు అవుతూ ఉండడం రాయలసీమ ప్రారబ్దమా? మైనార్టీ పార్టీయైనా ప్రభుత్వం ఏర్పాటుచేసుకోవడానికి, ఉనికిలో ఉన్న ప్రభుత్వాలను అస్థిరపర్చడానికి లేదా కూలగొట్టడానికి, ప్రజల చేత ఛీ అనిపించుకున్న ప్రభుత్వాలు సైతం భావోద్వేగాల ఆధారంగా అధికారం నిలబెట్టుకోవడానికి రాయలసీమ నిచ్చెనగా ఉపయోగపడుతుండడంపై ఆవేదనతోనే ఆ ప్రశ్న వేశాను. ఇది వీడని దురదృష్టం, తీరని శాపం, సందేహం లేదు. అవిభక్త మద్రాసు రాష్ట్రం నుంచి వేరు పడిన ఆంధ్రరాష్ట్రం 1953 అక్టోబర్ 1న అవతరించగా, అదే నెల 15న ప్రకాశంపంతులు ముఖ్యమంత్రిగా నీలం సంజీవరెడ్డి ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటిలాగే రాజధాని సమస్య అప్పుడూ తలెత్తగా తుదకు కర్నూలును రాజధానిగా ప్రకటించారు. శ్రీ బాగ్ ఒడంబడిక మేరకు కర్నూలును రాజధానిగా ప్రకటించామని నీలం సంజీవరెడ్డి సహా కాంగ్రెస్ నేతలు పదే పదే చెప్పారు. నిజం చెప్పాలంటే క్షేత్రస్థాయి పరిస్థితులు ఇందుకు ఎక్కువగా దోహద పడ్డాయి తప్ప, చిత్తశుద్ధితో ఆ నిర్ణయం అమలు జరగలేదు. అదే వాస్తవమైతే అప్పట్లోనే విశాఖను శాశ్వత రాజధాని చేస్తామని ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చేవారు కాదు. శ్రీ బాగ్ ఒడంబడికలో అతి ముఖ్యమైన సాగునీటి అంశంలో నీలం సంజీవరెడ్డి తను ముఖ్యమంత్రిగా ఉంటూ సిద్దేశ్వరం బహుళార్ధ సాధక ప్రాజెక్టు పక్కన బెట్టి, శ్రీ శైలం కేవలం జల విద్యుత్తుత్పత్తి ప్రాజెక్టుగా నిర్మాణానికి తలపెట్టేవారు కాదు. ఆనాటి రాష్ట్ర శాసనసభలో 144 మంది సభ్యులు ఉండగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీకి 40 మంది, కమ్యూనిస్టు పార్టీకి 42 మంది సభ్యులున్నారు. పైగా కమ్యూనిస్టు పార్టీ బలపర్చగా ఎన్నికైన దాదాపు 18 మంది ఇండిపెండెంట్లు వున్నారు. ప్రకాశం పంతులు నాయకత్వాన గల కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీకి 20 మంది, ఆచార్య రంగా నాయకత్వాన గల కృషీకార్ లోక్ పార్టీకి 15 మంది, పివిజి రాజు నాయకత్వాన గల సోషలిస్టు పార్టీతో పాటు పలువురు ఇండిపెండెంట్ సభ్యులు వున్నారు. అంటే కాంగ్రెస్ పార్టీకి శాసనసభలో మెజారిటీ లేదు. ఈ నేపథ్యంలో విజయవాడలో రాజధాని నెలకొల్పాలని కమ్యూనిస్టులతో పాటు కాంగ్రెస్ లోని ఒక వర్గం పట్టుబట్టినా, కమ్యూనిస్టు పార్టీ ప్రతిఘటన తట్టుకుంటూ రోజువారీ కార్యక్రమాలు అక్కడ నుంచి నిర్వహించడం కష్టమని భావించి ప్రకాశం పంతులు, సంజీవరెడ్డి కలసి కర్నూలును రాజధాని చేశారు.ఇందులో ప్రకాశం పంతులుకు మరో బలహీనత తోడైంది. తన నాయకత్వాన ఎన్నికైన 20 మంది శాసనసభ్యులు కోస్తాలో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి గెలుపొందిన వారే. పైగా అవిభక్త మద్రాసు రాష్ట్ర శాసనసభలో కమ్యూనిస్టు పార్టీతో కలసి వ్యవహరించి ఉన్నారు. ఈ పూర్వరంగంలో, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడగానే మైనార్టీలో ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి పదవి ఆఫర్ చేయగానే జట్టు కట్టిన ప్రకాశం పంతులు కూడా ఆంధ్ర ప్రాంతంలో రాజధాని నెలకొల్పి ప్రభుత్వం నిర్వహించడం కుదరదని కర్నూలు రాజధాని వేపు మొగ్గు చూపారు. ఇదీ ఆనాడు శ్రీ బాగ్ ఒడంబడిక అమలు జరిగిన తీరు. 1937 లో శ్రీ బాగ్ ఒడంబడిక పై సంతకాలు చేసిన రాయలసీమ పెద్దలు మినహా, ఇప్పటివరకు అధికారం వెలగబెట్టిన సీమ వారెవ్వరూ శ్రీ బాగ్ ఒడంబడికను నిబద్ధతతో అమలు జరపలేదు. ఆనాడు శ్రీ బాగ్ ఒడంబడికకు ఆమోదం తెలిపిన సీమ పెద్దలు సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని విద్యకు, సాగునీటి వసతికి ప్రాధాన్యమిచ్చారు. శ్రీబాగ్ ఒడంబడిక అమలు చేశామని చెప్పుకున్న నీలం సంజీవరెడ్డి గాని, నేడు సీమకు న్యాయ రాజధాని ఇస్తామంటున్న జగన్మోహన్ రెడ్డి గాని లక్షలాది ప్రజల ఎడారి బతుకుల్లో వెలుగులు నింపే సాగునీటి ప్రాజెక్టులను అటకెక్కించి, కేవలం భావోద్వేగాల మాటున తమ ప్రయోజనాలను నెరవేర్చుకోవడం వాస్తవం కాదా? ఆ రోజుల్లో- సిద్దేశ్వరం బహుళార్ధ సా ధక ప్రాజెక్టుగా నిర్మింపబడితే కృష్ణ పెన్నార్ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో సాగుకు నీరు అందే ఆయకట్టు అంతటికీ నీటి వసతి ఏర్పడుతుందని పుచ్చలపల్లి సుందరయ్య గణాంకాలతో సహా ఘోషించినా ముఖ్యమంత్రి సంజీవరెడ్డి తోసిపుచ్చి శ్రీ శైలం ను కేవలం జల విద్యుదుత్పత్తి ప్రాజెక్టుగా నిర్మించారు.ఇక, కృష్ణ నికర జలాలను బచావత్ ట్రిబ్యునల్ పంపకం చేసి, రెండువేల సంవత్సరాల వరకు మిగులు జలాలు వినియోగించుకొనే స్వేచ్ఛ మాత్రమే ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చినందున, ఆ మిగులు జలాలతో ఎన్టీఆర్ రాయలసీమకు పలు పథకాలను ప్రకటించారు. కాని ఆనాడు రాయలసీమలో ఏం జరిగింది? వైయస్ రాజశేఖర రెడ్డి, మైసూరారెడ్డి తదితరులు నికరజలాలతోనే పథకాలు ప్రకటించాలని పాదయాత్రలు ఆందోళనలు చేసిన విషయం ప్రత్యేకించి చెప్పపనిలేదు. నికరజలాలు రాయలసీమ ప్రజలహక్కు, కాదనలేనిది. మరి, 1989 లో కాంగ్రెస్ పాలనలో హెూంమంత్రి అయిన మైసూరారెడ్డి గాని, 2004 లో ఏకంగా ముఖ్యమంత్రి పదవి చేపట్టిన వైయస్ రాజశేఖర రెడ్డిగాని రాయలసీమకు నికర జలాలను ఎందుకు కేటాయించలేక పోయారు? పైగా పెన్నా నది నీళ్లు నెల్లూరు జిల్లాకు తరలించుతున్నారని ఆనాడు ఆందోళన కూడా జరిగింది. ఈ రోజు కుందూ నది నీళు ఏకంగా జగన్మోహన్ రెడ్డి సోమశిలకు తరలించే కార్యక్రమం అమలు చేస్తుంటే వీళ్ల గళాలు ఏమైనవి?ఈ ఏడు అధిక వర్షాలతో ఎన్నడూ లేని విధంగా కొన్ని పదుల టియంసిలు నీరు పెన్నాలో ప్రవహించింది. కాని పెన్నా బేసిన్ లో ఎంత నీరు నిల్వ చేశారో చెబితే నవ్విపోతారు. 9.98 టియంసిల నీరు నిల్వ చేయగల మైలవరం జలాశయంలో 1.86 టియంసిలు, పెన్నా అహెూబిలంలో 11.1 టియంసిల నిల్వ సామర్థ్యముంటే 4.9 టియంసిలు నీరు మాత్రమే ఎందుకు ఉంది? ఇదే గత ప్రభుత్వంలో ఎంత యాగీ జరిగింది? ఈ లోపు చిత్తూరు జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగింది. గాలేరు నగరి పథకానికి చెంది ఏ డిపిఆర్ లోనూ లేకున్నా గండికోట జలాశయం నిల్వ సామర్థ్యం 16 టియంసిల నుంచి 26 టియంసిలకు పెంచి ఎత్తిపోతలు పెట్టి తుంగభద్ర ఎగువ కాలువ ఆయకట్టుకు రాజశేఖర రెడ్డి నీరు సరఫరా అమలు చేశారు. ఫలితంగా నేడు చిత్తూరు జిల్లాకు చెందిన రెండవ దశ పనులు మందగించి అతీగతీ లేకుండా పోయింది. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే రాజశేఖర రెడ్డి వారసత్వంతో ఆయన మొదలు పెట్టిన ప్రాజెక్టులన్నీ ఆగమేఘాల మీద పూర్తవుతాయని తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వారు నమ్మారు. కాని అంతా అడవి కాచిన వెన్నెల అయింది. క్రమేణా వారి గొంతుక జీర పోయింది, కొందరు మేధావులకు ఉన్నత పదవులు లభించాయి. జగన్మోహన్ రెడ్డి 2019 అక్టోబర్ లో సీమ పర్యటనకు వచ్చినపుడు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి సమగ్ర పథకం సమర్పించమని అధికారులను ఆదేశించారు. వారు దాదాపు 33 వేల కోట్ల రూపాయల వ్యయంతో ఒక జాబితా సమర్పించారు. అందులోనిదే పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణ పనులకు చెందిన పథకం. ఈ ఎత్తిపోతలను ఇప్పటికే (రాజశేఖర రెడ్డి మొదలు పెట్టారు, చంద్రబాబు పూర్తి చేశారు) నిర్మింపబడిన ముచ్చుమర్రి నుండి అధికారులు ప్రతిపాదిస్తే, గత ప్రభుత్వాల పొడగిట్టని జగన్మోహన్ రెడ్డి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్దకు మార్చి, తెలంగాణతో మరింత తగాదా పెంచారు. కావాలనే పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద విస్తరణ పనులు పెట్టారని తదనంతర పరిణామాలు తెలియ జేస్తున్నాయి. శ్రీ బాగ్ ఒడంబడికలో అమిత ప్రాధాన్యత ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపై శ్రద్ధపెట్టి, సీమకు న్యాయరాజధాని గురించి జగన్మోహన్ రెడ్డి మాట్లాడి ఉంటే కనీసం బాగుండేది. ఇప్పుడేమైంది? చాక్లెట్ ఇచ్చి నెక్లస్ ఎగ్గొడుతున్నారని నికార్సయైన సీమ ఉద్యమకారులు భావిస్తున్నారు. కేవలం తన ఆదేశాలతో అమలుకాగల కృష్ణ యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలుకు ఇవ్వలేని ముఖ్యమంత్రి న్యాయ రాజధాని ప్రకటన ఓట్లు దండుకోవడానికి తప్ప మరొకటి కాదని సీమవాసులు భావిస్తున్నారు. హైకోర్టు సరే, సాగునీటి ప్రాజెక్టుల మాటేమిటంటూ కొన్ని ఆందోళనలు మొదలైనవి. హైకోర్టు కూడా తమకు సమ్మతం కాదనీ, ప్రత్యేక రాష్ట్రంలో తప్ప సీమకు న్యాయం జరగదనే ప్రాంతీయవాదం వరకూ పరిస్థితి సాగడం కొసమెరుపు.

# న్యాయవ్యవస్థకు నాటి స్వర్ణయుగం వచ్చేనా?

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ వెంకటాచలయ్య ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆయన గౌరవార్థం ఏర్పాటు చేసిన విందుకు అప్పటి ప్రధాని పివి నరసింహారావు హాజరయ్యారు. ఇద్దరు పరస్పర గౌరవాభిమానాలతో పలకరించుకున్న తర్వాత పివి ఆయనతో మాట్లాడుతూ ' జస్టిస్ వెంకటాచలయ్య గారూ, మన మధ్య సుహృద్భావ సంబంధాలు ఉంటాయని భావిస్తున్నాను' అన్నారు. జస్టిస్ వెంకటాచలయ్య ఏ మాత్రం ఆలస్యం చేయకుండా 'ప్రధానమంత్రి గారూ మన మధ్య సుహృద్భావ సంబంధాలు ఎలా ఉంటాయి? ఉంటాయని నేను అలా అనుకోవడం లేదు..' అని అన్నారు. పివి చిరునవ్వు నవ్వి, 'సరేనండీ, సుహృద్భావ సంబంధాల సంగతి అటుంచండి, పరస్పర గౌరవం ఉంటే చాలు..' అని జవాబిచ్చారు. ఈ ఘట్టం గురించి జస్టిస్ వెంకటాచలయ్య 2017లో విశాఖపట్టణంలో జరిగిన ఒక కార్యక్రమంలో పివి నరసింహారావు స్మారకోపన్యాసం చేస్తూ వెల్లడించారు. పివిని రాజనీతిజ్ఞుడని, అత్యంత ప్రతిభావంతుడైన మేధావి అని అభివర్ణించిన జస్టిస్ వెంకటాచలయ్య, దివంగత ప్రధాని హయాంలో తాను ప్రభుత్వాన్ని ఎలా అగ్నిపరీక్షకు గురిచేసింది కూడా వివరించారు.జస్టిస్ వెంకటాచలయ్య చెప్పిన ఈ ఘట్టం భారత ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థకూ, కార్యనిర్వాహక వర్గానికి మధ్య ఉండాల్సిన సంబంధాలు ఎలా ఉండాలో చెబుతాయి. చాలా మంది న్యాయమూర్తులు పదవీ స్వీకారం చేసిన వెంటనే జస్టిన్ వెంకటాచలయ్య తమకు ఆదర్శమని చెబుతారు కాని ఆయన అడుగుజాడల్లో తుచ తప్పకుండా నడిచిన వారు మనకు అంతగా కనపడరు.పివి హయాంలో ప్రారంభమైన ఆర్థిక సంస్కరణలను జస్టిస్ వెంకటాచలయ్యతో పాటు జస్టిస్ అహ్మది, జస్టిస్ జెఎస్ వర్మ తీవ్రంగా ప్రశ్నించారు. జస్టిస్ కుల్దీప్ సింగ్ పర్యావరణంపై ఎన్నో చరిత్రాత్మక తీర్పులు వెలువరించారు. పెట్రోలు బంకులు, ప్రభుత్వ నివాస గృహాల కేటాయింపులో నాటి కేబినెట్ మంత్రులు సతీశ్ శర్మ, షీలా కౌల్ నిర్ణయాలను తప్పు పట్టారు. సుప్రీంకోర్టు సిబిఐ కేసులను పర్యవేక్షించడం కూడా పివి హయాంలోనే ప్రారంభమైంది. సిబిఐ సుప్రీంకోర్టుకు జవాబుదారీగా ఉండాలి కాని రాజకీయ నాయకత్వానికి కాదని నాడు ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. నాటి సిబిఐ డైరెక్టర్ ను కూడా సుప్రీంకోర్టు బోనులో నిలబెట్టింది. సిబిఐ పనితీరును పర్యవేక్షించే బాధ్యతను సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ కు అప్పజెప్పింది. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కూడా సుప్రీంకోర్టు మద్దతుతో స్వేచ్ఛగా వ్యవహరించింది. సుప్రీంకోర్టు ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడం వల్ల నరసింహారావు ప్రభుత్వం ఎన్నో సమస్యలను ఎదుర్కొంది. కాని దేశ విస్తృత ప్రయోజనాల రీత్యా ఆయన ఏనాడూ పెదవి విప్పి



మాట్లాడలేదు. పార్లమెంట్ లో ఆయన నిర్ణయాలపై తీవ్ర గందరగోళం రేగినప్పుడు కూడా న్యాయవ్యవస్థపైనే ఆయన బాధ్యత మోపారు. తాను కేవలం న్యాయవ్యవస్థ నిర్ణయాలను అమలు చేస్తున్నానని చెప్పారు. తన పట్ల న్యాయవ్యవస్థ ఏ విధంగా ప్రవర్తిస్తుందన్న విషయానికి పివి అంత ప్రాధాన్యత నీయలేదు. న్యాయవ్యవస్థ స్వతంత్రంగానే వ్యవహరించాలని ఆయన అనుకునేవారు. ఆయన స్వతహాగా న్యాయవాది కావడం ఇందుకు కారణమేమో? !పివి యుగం ముఖ్యంగా న్యాయవ్యవస్థకు సంబంధించి స్వర్ణయుగం అని చెప్పక తప్పదు. నాటి పరిస్థితులతో పోలిస్తే ఎన్నో మార్పులు వచ్చాయి. ప్రధాన న్యాయమూర్తి పదవిని నిర్వహించిన 16 మందిలో 8 మంది అవినీతిపరులని మాజీ న్యాయమంత్రి , సీనియర్ న్యాయవాది శాంతి భూషణ్ 2010లో సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్ లో అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎవరినైనా కొనుగోలు చేయొచ్చు అని నాడు గుజరాత్ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్ జె ముఖోపాధ్యాయ అన్నారు. ఈ పరిస్థితి గత దశాబ్దంలో మారిందా, ఇంకా దిగజారిందా అన్నవిషయం న్యాయవ్యవస్థలో నిత్యసంబంధాలున్నవారే స్పష్టంగా చెప్పగలరు. కార్యనిర్వాహక వర్గ నిర్ణయాల్లో న్యాయవ్యవస్థ లోపాలను ఎంచుతోందా, లేక కార్యనిర్వాహక వర్గం న్యాయవ్యవస్థ ను ప్రభావితం చేస్తోందా అన్న అనుమానాలు గత కొన్నేళ్లుగా కలుగుతున్నాయి. నేరచరితులైన ప్రజా ప్రతినిధులపై విచారణను వేగవంతం చేయడంతో పాటు అనేక కీలక కేసుల విచారణ ను ప్రక్కన పెట్టారు. ఇందిరాగాంధీ వంటి నేత పదవీ గండంలో పడి ఎమర్జెన్సీ విధించడానికి ఒక హై కోర్టు ప్రధానన్యాయమూర్తి తీర్పు కారణమైంది. ఈ ఏడాది ఏప్రిల్ లో పాకిస్థాన్ లో కూడా ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ పదవి కోల్పోవడానికి ఆ దేశ సుప్రీంకోర్టు తీర్పు దారితీసింది. న్యాయవ్యవస్థ తీర్పులతో వివిధ దేశాధినేతలు జైలు పాలైన సందర్భాలెన్నో ఉన్నాయి. ఒక ప్రజాస్వామ్యం పనితీరుపై ప్రజల విశ్వాసం పెరగాలంటే న్యాయవ్యవస్థ నిజాయితీగా పనిచేయడం అవసరం. న్యాయవ్యవస్థ అవినీతికి, ప్రలోభాలకు, ఒత్తిళ్లకూ అతీతం అని తేలినప్పుడు ఈ విశ్వాసం మరింత పెరుగుతుందనడంలో సందేహం లేదు.ఇటీవల ఢిల్లీ హైకోర్టు, మద్రాస్ హై కోర్టులకు ప్రధానన్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తించిన ఏపి షా గత ఎనిమిదేళ్లలో పలు సందర్భాల్లో సుప్రీంకోర్టు ప్రభుత్వ నియంత్రణకు లొంగిందని అభిప్రాయపడ్డారు. పౌరసత్వ చట్టం, ఆర్టికల్ 370 రద్దు జోలికి ఎందుకు పోలేదన్నది చర్చనీయాంశం. కాని ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించే ఎలెక్టోరల్ బాండ్ల పథకం, హెబియస్ కార్పస్ కేసులను పట్టించుకోలేదని, కొవిడ్ సమయంలో వలస కూలీల దుస్థితి పై ప్రభుత్వ వైఖరినే సమర్థించిందని, భావ వ్యక్తీకరణ కు సంబంధించి పది కేసుల్లో కేవలం మూడు కేసులనే పట్టించుకున్నదని జస్టిస్ షా అన్నారు. జస్టిస్ గొగోయ్ అనేక ముఖ్యమైన కేసుల్లో సమాచారాన్ని సీల్డు కవర్లలో సమర్పించమని కోరడం, ఈ కేసుల విచారణను పక్కన పెట్టడం ప్రశ్నార్థకమైందని ఆయన అన్నారు. ప్రధానమంత్రిని ప్రశంసలతో ముంచెత్తిన జస్టిస్ అరుణ్ మిశ్రా ను కూడా ఆయన తప్పు పట్టారు.వీరిద్దరిలో ఒకరు తమ పదవి ముగిసిన తర్వాత ఒకరు రాజ్యసభ సభ్యత్వాన్ని, మరొకరు జాతీయ మానవ హక్కుల సంఘం చైర్మన్ పదవిని స్వీకరించడం అనుచితమని, ఇది లా కమిషన్ అభిప్రాయానికి విరుద్ధమని ఆయన అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ ఆత్మ గా వ్యవహరించిన ఆర్టికల్ 32 (సుప్రీం కోర్టుకు వెళ్లే హక్కు) క్రింద పిటిషన్లను తాను ప్రోత్సహించబోనని మరో సిజె బాబ్డే ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. జస్టిస్ రమణ ప్రధానన్యాయమూర్తి అయిన తర్వాత న్యాయవ్యవస్థపై కొంత గౌరవం పెరిగిందని ఆయన అంగీకరించారు. న్యాయపరిపాలనా వ్యవస్థను కట్టుదిట్టం చేసిన జస్టిస్ రమణ రాజద్రోహ నేరంపై స్టే విధించడం మాత్రమే కాదు, లఖీంపూర్ ఖేరీ కేసులో కేంద్రమంత్రి అజయ్ మిశ్రా కుమారుడిని అరెస్టు చేయించడం, కశ్మీర్ లో ఇంటర్నెట్ పై నిషేధాన్ని ఎత్తివేయించడం, పెగాసస్ నిఘాపై కమిటీని నియమించి ప్రభుత్వం తమకు సహకరించడం లేదని స్పష్టం చేయడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మానవ హక్కుల పరిరక్షణకు బహిరంగంగా వత్తాసు పలికారు. జస్టిస్ రమణ న్యాయస్థానాన్ని ముందుండి నడిపించారని దుష్యంత్ దవే వంటి సీనియర్ న్యాయవాదులు మాత్రమే కాదు, సాధారణంగా ఎవరికీ సర్టిఫికెట్లు ఇవ్వని ప్రొఫెసర్ ఉపేంద్ర బక్షిలాంటి న్యాయనిపుణులు కూడా ప్రశంసించిన విషయాన్ని గుర్తుంచుకోవాలి.జస్టిస్ రమణ తర్వాత ప్రధాన న్యాయమూర్తి అయిన జస్టిస్ లలిత్ కేవలం 74 రోజులు పదవిలో ఉన్నప్పటికీ తనదైన ముద్ర వేశారు. వందలాది పెండింగ్ కేసులను పరిష్కరించడం, రాజ్యాంగ బెంచ్ కేసులను ప్రత్యక్ష ప్రసారం చేయించడం, మానవ హక్కుల కార్యకర్త తీస్తా సెతల్ వాద్, జర్నలిస్టు సిద్దిఖీ కప్పన్ లకు బెయిల్ ఇవ్వడం, సిఏఏ , పెద్ద నోట్ల రద్దుకు సంబంధించి కేసులను విచారణకు స్వీకరించడం ఆయన హయాంలో జరిగిన నిర్ణయాల్లో చెప్పుకోదగ్గవి. అయితే మావోయిస్టులతో సంబంధాలున్నాయని ఆరోపణకు గురైన ప్రొఫెసర్ సాయిబాబా పై బొంబాయి హై కోర్టు కేసు కొట్టివేసిన తర్వాత ఆగమేఘాలపై శనివారం నాడు సుప్రీం కేసును విచారించి ఆయన విడుదలపై స్టే విధించడం కూడా జస్టిస్ లలిత్ హయాంలోనే జరిగింది. అతి అరుదైన సందర్భాల్లో తప్ప ఒక హైకోర్టు నిర్ణయంపై స్టే విధించడం గతంలో ఏనాడూ జరగలేదని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ మదన్ లోకూర్ తో పాటు అనేక మంది న్యాయనిపుణులు వ్యాఖ్యానించారు. సాయిబాబా కేసును అర్జెంట్ గా విచారించేందుకు నిరాకరించిన జస్టిస్ డివై చంద్రచూడ్ ఇప్పుడు భారత ప్రధాన న్యాయమూర్తి. రెండు సంవత్సరాల సుదీర్ఘకాలం ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తించే జస్టిస్ డివై చంద్రచూడ్ పదవీకాలంలోనే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రెండవ టర్మ్ చివరి ఏడాదిన్నర కాలం ముగియనుంది. మోదీ హయాంలో తీసుకున్న అనేక నిర్ణయాలు, తీసుకోబోయే అనేక నిర్ణయాలు ఆయన హయాంలో సుప్రీంకోర్టు ముందుకు రానున్నాయి. కిస్సా కుర్సీకా కేసులో ఇందిరాగాంధీ కుమారుడు సంజయ్ గాంధీని జైలు కు పంపిన జస్టిస్ వై.వి చంద్రచూడ్ ఆయన తండ్రి. న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడేందుకు తన తండ్రి మాదిరే తాను వ్యవహరిస్తానని, కొన్ని సందర్భాల్లో తండ్రి అభిప్రాయాలతో కూడా విభేదించగలనని జస్టిన్ డివై చంద్రచూడ్ ఇప్పటికే నిరూపించుకున్నారు. అత్యంత ఆధునిక భావాలు గల మేధావి, మహిళల హక్కులు, వ్యక్తి స్వేచ్ఛ, ప్రైవసీ హక్కు విషయంలో రాజీ పడని న్యాయమూర్తిగా గుర్తింపు పొందిన జస్టిస్ డివై చంద్రచూడ్ హయాంలో న్యాయవ్యవస్థకు మళ్లీ స్వర్ణయుగం వస్తుందా అన్నది వేచి చూడాలి.

# ట్విటర్ పక్షి పయనమెటు?

ప్రపంచవ్యాప్తంగా సామాజిక మాధ్యమాలలో ట్విటర్ అత్యంత ప్రభావంతమైనది, భారత్ తో సహా కొన్ని వర్ధమాన దేశాలలో సామాన్యులలో ఫేస్‌బుక్ ప్రాచుర్యం పొందినా రాజకీయ, సామాజిక, ఆర్థిక వర్గాలకు చెందిన ప్రముఖులలో అత్యధికులు తమ అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి ట్విటర్ ను వినియోగించడానికే ఇష్టపడతారు. సామాజిక మాధ్యమాల వాడకంపై విశేష అభిరుచి చూపుతున్న భారత్, ట్విటర్ కు ప్రపంచంలో మూడవ పెద్ద మార్కెట్ గా ప్రసిద్ధి కెక్కింది. కేంద్ర ప్రభుత్వ అధికార వర్గాలు అన్నీ విధిగా ట్విటర్ ను వినియోగించాలని నరేంద్ర మోదీ ప్రభుత్వం మొదటి నుంచీ ప్రోత్సహిస్తూ వస్తోంది. తత్ఫలితంగానే కేంద్ర ప్రభుత్వ అధ్వర్యంలోని మంత్రిత్వ శాఖలు అన్నీ ఇప్పుడు తమ సమాచారాన్ని ట్విటర్ ద్వారానే వెల్లడిస్తున్నాయి. ఢిల్లీలో మోదీ, రాష్ట్రాలలో కెటీఆర్, రేవంత్ రెడ్డి, నారా లోకేశ్, విజయసాయిరెడ్డి మొదలైనవారి ట్వీట్ల ఆధారితంగా వార్తలు పెరిగిపోతున్నాయి.వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం చేసిన పోరాటంలో ట్విటర్ ఒకింత నిర్మాణాత్మక పాత్ర వహించింది. దీంతో కేంద్రం ఆ సామాజిక మాధ్యమాన్ని కట్టడి చేసే యత్నాలు చేసి సఫలమయింది. తమ రాజకీయ, సైద్ధాంతిక విధానాలకు భిన్నంగా ఉన్న వారెవరు కూడా తమ అభిప్రాయాలను వెల్లడించకుండా తన అధికార పలుకుబడిని వినియోగించి ట్విటర్ ను నియంత్రిస్తుందన్న ఆరోపణలు మోదీ సర్కార్ పై ప్రబలంగా ఉన్నాయి. సామాజిక మాధ్యమాల ద్వారా రాజకీయ ప్రచారం చేయడంలో ప్రత్యర్థులకు అందనంత ఎత్తులో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎలాగైతేనేం ట్విట్టర్ ను తన గుప్పిటలోకి తీసుకోగలిగింది. ఒక్క మన దేశమే కాదు, నైజీరియా, టర్కీ మొదలైన దేశాల ఒత్తిడికి కూడా ట్విటర్ తలవంచిన విషయాన్ని విస్మరించరాదు. సమాచార వ్యవహారాలపై నియంత్రణతో ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండే గల్ఫ్ దేశాలు కొన్నింటికి ట్విటర్ సంస్థలో భారీ పెట్టుబడులు ఉన్నాయనే విషయాన్ని కూడ గుర్తుంచుకోవాలి. గల్ఫ్ దేశాల పెట్టుబడులపై సాక్షాత్తు అమెరికా అధ్యక్ష శ్వేత భవనమే సందేహాలు వ్యక్తం చేసిన విషయాన్ని గమనించాలి. అమెరికా అధ్యక్ష ఎన్నికల సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అసత్య ప్రచారాలకు ట్విటర్ ను ఏ విధంగా దుర్వినియోగం చేసి అభాసుపాలయ్యారనే విషయాన్ని కూడ మరిచిపోరాదు. ఇక రాజకీయ విభేదాలు రచ్చకెక్కి వ్యక్తిగత నిందలు, తిట్ల వరకు కూడ ట్విటర్ వేదికగా మారి అసహ్యం, జుగుప్సాకర స్థితికి చేరుకున్న విషయాన్ని తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు ఎంపీల (ముఖ్యంగా రాజ్యసభ సభ్యుల) సందేశాలను గమనిస్తే తెలుస్తుంది. హైద్రాబాద్ నుంచి వాషింగ్టన్ దాకా, యువ సామాజిక కార్యకర్తలు ఎందరో ట్విటర్ ను సామాజిక సంక్షేమ చర్యల కొరకు సమర్థంగా సద్వినియోగం చేసుకొంటోన్న విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలి. మొత్తానికి ప్రపంచవ్యాప్తంగా శరవేగంగా సమాచార మార్పిడి, అభిప్రాయాల వ్యక్తీకరణకు ట్విటర్ ఒక అనువైన వేదికగా ఉందనే విషయాన్ని అందరూ ఆంగీకరించి తీరాలి. ఒక ప్రైవేటు సంస్థ యాజమాన్యం మారడం అనేది పూర్తిగా అంతర్గత వ్యవహారమే. అయినా ఐక్య రాజ్యసమితి మానవ హక్కుల సంఘం దీనిపై స్పందించిందంటే ట్విటర్ ప్రాధాన్యం అవగతమవుతుంది. ఈ నేపథ్యంలో విభిన్న వ్యాపారాలు చేసే కుబేరుడు ఎలాన్ మస్క్ ట్విటర్ ను కైవసం చేసుకోవడం పై దుమారం రేగుతోంది. భావ ప్రకటన స్వేచ్ఛకు గట్టి మద్దతుదారుడినని చెప్పుకునే మస్క్ ట్విటర్ ను కైవసం చేసుకున్న వెంటనే పక్షికి స్వేచ్ఛ లభించిందని పోస్ట్ చేసిన వ్యాఖ్య అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. మానవతా వాదానికి మద్దతుగా తాను ట్విటర్ ను కొనుగోలు చేసానని కూడ ఆయన చెప్పుకొచ్చాడు. స్వేచ్ఛాయుత రాజకీయ అలోచనలు, ద్వేషపూరితమైన ప్రకటనలు పరస్పర వైరుధ్యాలు. ఒక వ్యాపారవేత్తగా విభిన్న వ్యాపారాలు చేసే మస్క్ అంతర్జాతీయంగా వివిధ దేశాలలో ట్విటర్ ను ఎంత వరకు స్వేచ్ఛగా ఎగరనిస్తాడనేది అనుమానమే. ట్విటర్ లో ఇక అన్నీ ఉచితం కాదని మస్క్ చెప్పడం గమనార్హం.

# ఎర్రబెల్లి దయాకర్‌కు వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెమోరండం

ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 16ప్రజాపాలన ప్రతినిధి:సింగారం రెవెన్యూ పరిధిలో 1400 ఎకరాలు 4 గ్రామాల రక్షిత కవులు దారులు నాలుగు తరాలుగా సాగు చేస్తున్న భూమికి పట్టాలు ఇవ్వాలని రవీంద్రభార తిలో గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కి మెమోరాండం ఇవ్వడం జరిగింది,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లాకమిటీ సింగారం గ్రామ రెవేన్యూ పరిధిలో . సింగారం తాటిపర్తి కుర్మిద్ద నంది వనపర్తి గ్రామ ల రక్షిత కవులు దారులు 4తరాలుగా సాగు చేసుకుంటున్న 1400ఎకరాల భూమికి. పట్టాలు ఇవ్వాలని గ్రామీణ అభివృద్ధి శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారికి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు



కార్యదర్శులు పి అంజయ్య కందుకూరి జగన్ గార్లు మాట్లాడుతూ 4 తరాలుగా సాగు చేస్తున్నారు 1950 సంవత్సరంలో %ూ%.37ఏ సర్టిఫికెట్ ఇచ్చారు .మరి కొంత మందిని రక్షిత కవులు దారులుగా నమోదు చేసినారు.అప్పటినుంచి బావులు బోర్లు వేసి ఈ భూములను జివిస్తున్నారు 1953 సంవత్సరంలో భూ యజమానులు కౌలు రైతులకు భూమి దక్కకుండా 38 ఈ ఇవ్వకుండా. దొంగతనంగా దేవుని పేరు రాసి రైతులను నిలువెళ్లన మోసం చేసినారు ఇప్పటికి నిరాహార దీక్ష లు కలెక్టర్ ఎమ్మార్వో ఆఫీసులో ముందు ధర్నాలు పాదయాత్రలు అధికారులకు అధికారులకు మెమొరండాలి ఇవ్వడం జరిగింది తమరు రెవెన్యూ మంత్రి దృష్టి తీసుకుపోయి నాలుగు గ్రాముల రైతులకు పట్టాలు చేయాలని తమరికి సవి న్వయంగా కోరుకుంటూన్నాము.వెట్టిచాకిరి విముక్తి కింద 10 గ్రామాలల్లో భూములు గవర్నర్ పేరా పాస్ పుస్తకాలు ఇచ్చి రైతులకు భూములు ఇవ్వడం జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగా గవర్నర్ పేరు రద్దు చేసినారు . ధరణి రాకముందు కొన్ని గ్రామాలకు వచ్చినవి ధరణి వచ్చిన తర్వాత ఆప్షన్ లేదని ధర్మన్నగూడ 10 మంది గున్ గల్ 17 మంది నల్లవెల్లి 10 మంది యాచారం 33 మంది సింగారం 5 మందికి రాలేదు వెంటనే ధరణిలో ఆప్షన్ ఇప్పించి పేదలకు న్యాయం చేయగలరనిధర్మాన్నగూడెం గ్రామంలో 30 సంవత్సరాల క్రితం 60 ఎకరాలు కొనుగోలు చేసినారు రికార్డులో 25 సంవత్సరాలు 2016 వరకు రికార్డులో వున్నారు పట్టాలు చేయడం లేదు కాబట్టి చట్ట ప్రకారం 12 సంవత్సరాలు రికార్డులో ఉంటే రైతులకు పట్టాలు చేయొచ్చు అనేది చట్టం చెప్పుతుంది కాబట్టి పెదరైతులకు న్యాయం చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాముమంత్రి సానుకూలంగా స్పందించారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతామని చెప్పారు. మెమొరాండం ఇచ్చిన వారిలోతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి అంజయ్య కందుకూరి జగన్ ఎం శ్రీమన్నారాయణ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు మండల భాషయ్య సర్పంచి ధర్మన్నగూడ భూ సాధన కమిటీ కార్యదర్శి జె రాములు %ఎష్ట్ర% బుగ్గరాములు ఎం జంగయ్య ఎం రాములు ఎం సురేష్ శేఖర్ %ఎష్ట్ర% సంజీవ చెన్నారెడ్డి డి యాదయ్య సత్తమ్మ తదితరులు ఉన్నారు.

## నాటు సారా తయారు చేసినా..అమ్మినా కఠిన చర్యలు: మెట్ పల్లి రేంజ్ ఎక్సైజ్ సీ.ఐ ఎం.రాధ




కోరుట్ల, నవంబరు 16 (ప్రజాపాలన ప్రతినిధి): మేట్ పల్లి పరిధిలోని బండాలింగాపూర్ గ్రామానికి చెందిన గోరువంతుల అశోక్ అనే వ్యక్తి నాటుసారాయి అమ్ముతూ 10 ఫిబ్రవరి 2022 రోజున పట్టుబడగా, ఒక సంవత్సర కాలం పాటు, మెట్ పల్లి తహాశీల్దార్ ముందు, ఒక లక్ష రూపాయలు పూచి కత్తుపై బైండోవర్ చేసినారని, కాని గోరువంతుల అశోక్ తన ధోరణి మార్చుకోకుండా నాటుసారాయి అమ్ముతూ 17 అక్టోబర్ 2022 మళ్ళీ పట్టుపడ్డడు. అతని మీద కేసు నమోదు చేసి, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు మెట్ పల్లి మండల మేజిస్ట్రేట్ తహాశీల్దార్ నడిమెట్ల సత్యనారాయణ నిందితునికి ఒక లక్షరూపాయలు జరిమానా విధించగ, నిర్ణీత గడువులోగా జరిమానా కట్టనందున జైలు శిక్ష విధించి, జిల్లా కారాగారము, కరింనగర్ కి తేదీ: 04/11 2022 రోజున రిమండ్ కు తరలించినామని అన్నారు.బుధవారం రోజున నిందితుని భార్య. జరిమానా రుసుము 1,50,000/- ఒక లక్ష రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జమచేసి, తన భర్తకు బెయిల్ ఇప్పించగలరని మండల మేజిస్ట్రేట్ మెట్పల్లి తహాశీల్దార్ కి అర్జి పెట్టుకోగా, తహాశీల్దార్ నడిమెట్ల సత్యనారాయణ గోరువంతుల అశోక్ కు బెయిల్ మంజూరు చేయగా తేది: 16. 11. 2022 రోజున జైలు అధికారులు నిందితుడిని విడుదల చేసినట్లు, ఎగ్సైజ్ సీఐ ఎం.రాధ తెలిపారు. ఈ సంధర్భంగా ఎగ్సైజ్ సీఐ ఎం.రాధ మాట్లాడుతూ నాటుసారాయి తయారి, రవాణా, మరియు అమ్మకాలు చేపడితే కఠిన చర్యలుంటాయని మెట్పల్లి సర్కిల్ నందుగల మెట్పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కోరుట్ల మరియు కథలాపూర్ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా నాటుసారాయి అమ్మకాలు జరిపితే పై విధంగా చట్టపరమైన కఠినచర్యలు ఉంటాయని, కావున ప్రజలు అటువంటి కార్యకణపాలకు దూరంగా ఉండాలని మెట్ పల్లి రేంజ్ ఎగ్సైజ్ సీఐ ఎం.రాధ హెచ్చరించారు.

## నవ్య ఫౌండేషన్ అధ్యర్యంలో కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభం




ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 16ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని ఎంబి ఆర్ నగర్లో నవ్య ఫౌండేషన్ అధ్యర్యంలో కుట్టు మిషన్ శిక్షణ తరగతులు లంచానంగా ప్రారంభమాయ్యాయి.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు మాట్లాడుతూ ఉచితంగా గృహిణిలకు, మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ నవ్య ఫౌండేషన్ తరపున ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని,గత ఎన్నో ఏండ్లుగా వివిధ సమాజ సేవ కార్యక్రమాలు చేపట్టిన నవ్య ఫౌండేషన్ కు,అనునిత్యం కష్టపడుతు ఫౌండేషన్ కార్యక్రమలను విజయవంతం జేస్తున్నా చైర్మన్ మడుపు శ్రీరమ్య వేణుగోపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే వందలాది మంది యువతీ,యువకులకు అనేక రంగాల్లో శిక్షణనిచ్చి వివిధ సంస్థల్లో ఉపాధివకాశాలు ఈ ఫౌండేషన్ కల్పించిందని కొనియాడారు.మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి మాట్లాడుతు. సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతూ ఎంతోమంది యువత జీవితాలు నవ్య ఫౌండేషన్ తీర్చిదిద్దిందని అభినందించారు.అనంతరం నవ్య ఫౌండేషన్ చైర్మన్ మడుపు శ్రీరమ్య మాట్లాడుతూ తమ ఫౌండేషన్ నిరంతరం మహిళల అభ్యున్యాతి కోసం పాటుపడుతుందని,మహిళల అభివృద్దే లక్ష్యంగా గత ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తూ అనేక రంగాల్లో ఉపాధి కల్పించి ఆర్థికంగా సుస్థిరం చేశామని,యువతకు, నిరుద్యోగులకు,విద్యార్థులకు ఎల్లవేళలా తమ ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.ఈ కుట్టు మిషన్ శిక్షణ తరగతులకు వందమందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారని,రెండు బ్యాచులుగా విభజించి శిక్షణ ఇచ్చి తగిన ఉపాధి కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నవ్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాల్,బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు బూడిద నర్సింహా రెడ్డి,బిఎస్పి రాష్ట్ర నాయకులు కొంద్రు రఘుపతి,తెరాస మున్సిపల్ అధ్యక్షులు అల్వాల వెంకట్ రెడ్డి,తెరాస సీనియర్ నాయకులు తాళ్ల మహేష్ గౌడ్, కౌన్సిలర్ నల్లబోలు మమత శ్రీనివాస్ రెడ్డి తెరాస వార్డు అధ్యక్షులు గోపిగౌడ్, మహేందర్ ఫౌండేషన్ సిబ్బంది బంద కుమార్,శాంతి,మాదవి, సుజాత,కోటేశ్వరమ్మా, భాగ్యలక్ష్మి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఎన్ను యాదగిరి రెడ్డిని నియమించినందుకు బండి సంజయ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 16 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ గా ఎన్ను యాదగిరి రెడ్డిని నియమిస్తూ బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ను యాదగిరి రెడ్డి మాట్లాడుతూ నా చిన్ననాటి నుండే ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ లో పనిచేయడం జరిగిందన్నారు. ఇబ్రహీంపట్నం ఆర్ఎస్ఎస్ ఖండ శారీరక ప్రముఖ్ గా వివిధ గ్రామాలలో పని చేస్తూ శాఖ నేర్పించడం జరిగింది, ఏబీవీపీ లో పని చేస్తూ ప్రగతి కాలేజీలో విద్యాభ్యాసం చేస్తూ భాగ్యనగర్ ఏబీవీపీ కమిటీలో నగర కార్యవర్గ సభ్యులుగా పనిచేయడం జరిగిందన్నారు. వివేకానంద యువజన సంఘాలను ప్రతిష్టపరుస్తూ రంగారెడ్డి జిల్లా యువజన సంఘాల అధ్యక్షునిగా పనిచేస్తూ అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య చేతుల మీదుగా ఉత్తమ యువజన నాయకుడిగా ప్రశంష పత్రం అందుకోవడం జరిగింది. బిజెపి పార్టీ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శిగా రెండు పర్యాయాలు, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గాను, కిసాన్ మొచ్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాను పనిచేయడం జరిగింది. ఉప్పరిగూడ గ్రామ వార్డు సభ్యునిగా రెండు పర్యాయాలు, ఉప్పరిగూడ గ్రామ ఉపసర్పంచిగా పనిచేయడం జరిగింది. బిజెపి పార్టీ నాకు ఈ పదవి ఇచ్చినందుకు గాను పార్టీ ప్రతిష్ట కోసం ప్రతి ఒక్కరిని కలుపుకొని పని చేస్తానని, వచ్చే ఎన్నికలలో బిజెపి గెలుపే లక్ష్యంగా ఇబ్రహీంపట్నంలో బిజెపి జెండా ఎగిరే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ బాధ్యత అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ కి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి తో పాటు రాష్ట్ర జిల్లా నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు,

## ఆర్టీసీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: వాషింగ్ మిషన్ను ప్రారంభించిన ఈ.డి. వెంకటేశ్వర్లు



జగిత్యాల, నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అందరిదని సంస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని, బస్సులను కడిగే యంత్రాన్ని ఇక్కడ ప్రారంభిచుకోవడం సంతోషకరమని ఆర్టీసీ ఈ.డి. వి. వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జగిత్యాల డిపోను పరిశీలించిన ఈ.డి. వెంకటేశ్వర్లు ఆక్యుపెన్సీ తెచ్చిన ఆదర్శ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలతోపాటు పారితోషికం అందజేశారు. ఈ సందర్భంగా ఈ.డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్టీసీని బలోపేతం చేయడమే లక్ష్యంగా అందరి కృషి ఉండాలన్నారు. కరోన కష్ట కాలం తదుపరి క్రమక్రమేనా ఆర్టీసీ పురోగతిలోకి చేరుతోందని అన్నారు. ఇలాగే అందరి సహకారంతో మరింత వృద్ధిలోకి ఆర్టీసీని తెద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఎండి.ఖుస్రాస్ ఖాన్, డిప్యూటీ ఆర్.ఎం. ఓ.చందర్ రావు, డిప్యూటీ ఆర్.ఎం. ఎం. కవిత, ఈ. డి. సెక్రటరీ యుగంధర్, వేణుగోపాల్ రెడ్డి, డిఎం వెంకట నర్సప్ప, ఎం. ఎఫ్. కవిత సోషల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఉమారాణి, చంద్రయ్య. రమణ తోపాటు ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించిన వైయస్సార్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొలుగిరి అమృత సాగర్



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 16ప్రజాపాలన ప్రతినిది :మంచాల మండలం దాద్ పల్లి గ్రామంలో గిరిజనుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయం లో ఎల్లమ్మ పండుగా నిర్వహించిన వేడుకలో మంచాల మండలం అధ్యక్షుడు నేనవత్ ఆహ్వానం మేరకు వేడుకలో పాల్గొని ఎల్లమ్మ కు ప్రత్యేక పూజలు చేసిన వైయస్సార్ పార్టీ ఇబ్రహీంపట్నం ఇంచార్జ్ కొలుగురి అమృత సాగర్. రాష్ట్ర నాయకుడు కేసరి సాగర్ రాష్ట్ర నాయకుడు. మాదగోని జంగయ్య గౌడ్ యాచారం మండలం అధ్యక్షుడు. పంది జయరాజ్ మంచాల మండలం బిసి సెల్ నాయకుడు బూర జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

## నెర్రపల్లి రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలి



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 16ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలం నెరపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 14/1 నుంచి 14/6 వరకు 1994లో 62 ఎకరాల భూమిపై 63 మంది రైతులకు సీలింగ్ పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారు. 14/8 నుంచి 14/12 వరకు ఉన్న భూమిపై మాకు హక్కు ఉంటుందని పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారు అయితే ఇట్టి భూమిని తీసుకొని ఒక్కో రైతుకు 400 గజాల స్థలం ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదు. కాబట్టి మా భూమిపై మాకే హక్కు ఉన్నది మా భూములకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని ఈరోజు ఇబ్రహీంపట్నం డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ గారికి సీపీయం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా సీపీయం జిల్లా కార్యవర్గ సభ్యులు బి సామెల్ గారు మాట్లాడుతూ... రైతుల భూ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం అధికారులు విఫలమయ్యారని, ఏళ్ళు గడుస్తున్నా సమస్యలు ఎక్కడికక్కడ తిష్ట వేశాయని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ధరణితో అనేక మంది రైతులకు నష్టం జరుగుతుందని, నెర్రపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 14/1 నుంచి 14/6 వరకు 63 మంది రైతులకు 62 ఎకరాల భూమిపై సీలింగ్ పట్టాలు ఇచ్చారు. కానీ నేటికీ కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వలేదు పైగా ఇట్టి స్థలాన్ని తీసుకుని ఒక్కో రైతుకు 400 గజాల స్థలం ఇస్తామని చెప్పి ఎమ్మెల్యే ఈ భూమిని రైతులకు దక్కకుండా చూస్తున్నారని. 400 గజాల స్థలం అవసరం లేదని రైతుల భూమి పై రైతులకే హక్కు కల్పించి కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి ఎం.రామకృష్ణారెడ్డి, సీపీయం మండల కార్యవర్గ సభ్యులు పి జగన్, మున్సిపల్ కార్యదర్శి సిహెచ్ ఎల్లేష్, రైతులు డి.లింగస్వామి, నర్సింహా, మల్లయ్య,బాల్రాజ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆధ్వర్యంలో అక్రమ ప్రైవేట్ వాహనాల తనిఖీ



కోరుట్ల, నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల పట్టణంలో బుధవారం రోజున ఆర్టీసీ మరియు రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆర్టీసీ ఆదాయానికి గండి కొట్టే అక్రమ ప్రైవేట్ వాహనాలు(ఆటో,జీపు, టాటాఏసీ) తనిఖీనీ కోరుట్ల - వేములవాడ,కోరుట్ల - జగిత్యాల రూట్లో నిర్వహించి సరియైన పత్రాలు లేని మరియు పరిమితికి మించి ప్రయాణికులను తీసుకు వెళ్ళుచున్న వాహనాలకు జరిమానాలు మరియు 13 వాహనాలను సీజ్ చేశారు.సుమారుగా 1,50,000/- రూ"లను జరిమానా విధించడం జరిగిందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్డెంట్ జిపి సింగ్ నాయక్, సెక్యూరిటీ హెడ్ గార్డ్ మహేందర్ రెడ్డి, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్, తిరుమల రావు,లక్ష్మణ్, గోపాల్, శ్రావణ్ పాల్గొన్నారు.

## ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి: చింతల రాజలింగం



మేడిపల్లి, నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): ఎస్సీ ఉపకులాలకు వెయ్యి కోట్లతో ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి ఆదుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ను తెలంగాణ ఎస్సీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు చింతల రాజలింగం, గౌరవ అధ్యక్షులు డాక్టర్ చంద్రగిరి రాజమౌళి కోరారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఉప కులాల జనాభా 30 లక్షలు ఉన్నా, అన్ని రాజకీయ పార్టీలు మాతో ఓట్లు వేయించుకోవడానికే కానీ మా అభివృద్ధిని పట్టించుకునే పార్టీయే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లుగా ఎవరి జనాభా ఎంత ఉన్నదో ఆ జనాభా ప్రతిపాదికన రాజకీయ ఉద్యోగ ఫలాలు పంచాల కానీ మన రాష్ట్రంలో అది జరగడంలేదని పేర్కొన్నారు. మా కులాల వారికి చేసుకోవడానికి వ్యవసాయం, ఉండడానికి ఇల్లు, ఉద్యోగాలు లేక ఇబ్బందులకు గురి అవుతున్నామని తెలిపారు. అన్ని కులాల వారు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు అవుతూ ఉంటే మేము మాత్రం కుల ధ్రువీకరణ పత్రాలు కాడనే ఉండిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత బంధు ప్రతి ఒక్కరికి ఇవ్వాలని తెలిపారు. ఆర్ డి ఓ ద్వార కాకుండా ఎమ్మార్వో ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని అలాగే ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల వ్యవసాయ భూమి, కళాకారులకు రూ2 రూపాయల పింఛన్, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, బ్యాంకులలో ఏ పూచికత్తు లేకుండా రూ10 లక్షల రూపాయలు మాకు అందించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో దక్కలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాణాల మంగేష్, ఐక్యవేదిక కార్యదర్శి మోహన్, ఉపాధ్యక్షులు బైండ్ల యాదయ్య, జాయింట్ సెక్రెటరీ అమీన్పూర్ రవీందర్, మా స్టిల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగిళ్ల కిష్టయ్య, కారుని ముత్యాలు, కొండూరి రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంట విస్తరణ పెంపుపై అవగాహన..



తల్లాడ, నవంబర్ 16 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ రైతు వేదికలో సత్తుపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు యు. నరసింహారావు ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులకు మండలంలో ఆయిల్ ఫామ్ పంట విస్తీర్ణం పెంపుదల గురించి అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యానవన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ మొక్కలను, డ్రిప్ ను రాయతీపై అందజేస్తున్నారని అదేవిధంగా ఆయిల్ ఫామ్ పంట సాగు చేయదలచిన రైతులకు మొక్కకు 173 రూపాయలు ప్రభుత్వం చెల్లించగా రైతు వాటా కింద 20 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎకరానికి 57 మొక్కలు వేసుకోవాలని, సాగు నిర్వహణ ఖర్చుల నిమిత్తం సంవత్సరానికి 2100 రూపాయలను 4 సంవత్సరాల పాటు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్, ఉద్యానవనాధికారిణి మీనాక్షి, ఏఈవోలు పాల్గొన్నారు.


# ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - మేడిపల్లి | - 9346970159 |
| వెంకటస్వామి | - మంచిర్యాల | - 9515048103 |
| ఎం. గైబులు | - వికారాబాద్ | - 9704570475 |
| టి.రాంబాబు | - శేర్లింగంపల్లి | - 6301925113 |
| సత్య కిషోర్ | - అమీర్‌పేట | - 6309723472 |
| బోడ మనోహర్ నంద | - కరీంనగర్ | - 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - ఖమ్మం | - 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - మధిర | - 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - పాలేరు | - 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - మధిర రూరల్ | - 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - ఎర్రుపాలెం మండలం | - 8501020885 |
| బుక్యా.శ్రీను | - బోనకల్ | - 8688810293 |
| సి.మల్లేష్ | - ఇబ్రహీపట్నం | - 9618028334 |
| దుంపాల రాజేష్ | - మేడ్చల్ | - 9000178307 |
| వై.నర్సింహులు | - తాండూరు | - 7207677049 |
| టి.సురేష్ చారీ | - ఆసిఫాబాద్ | - 9000983108 |
| డి.భాస్కర్ | - బెల్లంపల్లి | - 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - జన్నారం రూరల్ | - 9493314399 |
| గొట్టె సురేందర్ | - మంచిర్యాల టౌన్ | - 9248528680 |
| గొడ్లబాబూరావు | - తల్లాడ | - 9848236015 |
| ఎల్.వెంకట్ | - మందమర్రి | - 8106891666 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | - కేతనపల్లి | - 9701844456 |
| సాయిబాబు | - భద్రాద్రి కొత్తగూడెం | - 9603149645 |
| ఎన్.బండయ్య | - చేవెళ్ల | - 9959032940 |
| నరేందర్ | - చేవెళ్ల | - 9490148304 |
| ఎం.పరమేష్ | - శంకరపల్లి | - 7989723793 |
| ఊదిరి మహేష్ | - చౌటుప్పల్ | - 9550941419 |
| జి.అర్జున్ | - శంకరపట్నం | - 7386777544 |
| ఎం.యాదయ్య | - చేవేళ్ల నియోజకవర్గం | - 8328236516 |
| ఎం.మురళీ | - షాబాద్ | - 9989770468 |


## ఉప్పల్ డివిజన్లో రూ 33 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభోత్సవం



మేడిపల్లి, నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి)ఉప్పల్ డివిజన్లోని హనుమాన్ నగర్లో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.హనుమాన్ నగర్ ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి రజితపరమేశ్వర్ రెడ్డి రూ.33 లక్షల నిధులను మంజూరు చేయించారు.బుధవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డితో కలిసి కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు.వరద సమస్య ముప్పు నుంచి తప్పించేందుకు కాలనీలో నాలా వైపు రిటర్నింగ్ వాల్ ను సైతం నిర్మాణం చేయించనున్నట్టుగా ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ ఈఈ నాగేందర్ డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈ వసంత, జలమండలి అధికారులు డీజీఎం రజనీకాంత్ రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు సర్వ బాబు యాదవ్ ,వేముల సంతోష్ రెడ్డి, మస్క సుధాకర్, పల్లె నర్సింగ్ రావు, టామ్ టామ్ వీరేష్ ,వేముల వెంకటరెడ్డి, చిలుకూరి శ్రీకాంత్,అరటికాయల వంశీ, భరత్ రెడ్డి, వంశీ, బొసాని పవన్, అనిత రెడ్డి, కాలనీ అధ్యక్షులు గంట రవీందర్ రెడ్డి ,బాకారం లక్ష్మణ్, చీపురుపల్లి నాగరాజ్,కోమటిరెడ్డి కృష్ణ రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,సుంకు శేఖర్ రెడ్డి ,తరువు రమేష్ ,గౌరిగ మహేష్ ,రామ్ రెడ్డి ,నవీన్ గౌడ్ ,షేక్ ఖాసీం వల్లి ,అమరేందర్ రెడ్డి ,శ్రీకాంత్ ,రామచంద్ర రెడ్డి ,కృష్ణ ముదిరాజ్ ,విజయ్ కుమార్ ,రాము గౌడ్ ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను సత్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి):జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఉప్పల్ ప్రెస్ క్లబ్లో జర్నలిస్టులను శాలవాలతో ఘనంగా సన్మానించి, జర్నలిస్టులకు పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలోని ఆర్థిక, రాజకీయ, సామాజిక తదితర అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ, మంచి, చెడులను ఎత్తి చూపి ఏ స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సును కోరుకునే వారే జర్నలిస్టులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి.వెంకట్రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.నరోత్తం రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు పల్లా మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎం. సురేష్ కుమార్, ఏ.వి. శ్రీధర్ రావు, సాగర్, సంయుక్త కార్యదర్శి జి.శివాజీ, శేఖర్, కోశాధికారి ఆర్ యాదగిరి గౌడ్, రిపోర్టర్లు శ్రీనివాస్, కిషోర్, శ్రీశైలం, ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులు కుమార్, సతీష్, కిరణ్, కర్ణాకర్, నరేందర్ పాల్గొన్నారు.

## తొలిమెట్టు కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయాలి: మండల విద్యాధికారి విజయ్ కుమార్



జన్నారం, నవంబర్ 16, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండల జిల్లా పరిషత్ సెకండరీ బాలుర పాఠశాలలో జరిగిన కాంప్లెక్స్ స్థాయి సమావేశంలో జన్నారం కాంప్లెక్స్, తపాలపూర్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారని, బుధవారం మండల పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయాలని మండల విద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు బోధించిన చక్కటి తరగతి గది కృత్యాలు గురించి ఉపాధ్యాయులు మాట్లాడారు. వివిధ రకాల బోధన వనరులను ప్రదర్శించారు. చక్కని బోధన వనరులను ఉపాధ్యాయులు తయారు చేసి తమ అనుభవాలను పంచుకున్నారు. తదుపరి మండల విద్యాధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తొలిమెట్టు కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయాలని, పాఠ్య ప్రణాళికలు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చక్కటి బోధన వనరులను ప్రదర్శించిన ఉపాధ్యాయులకు బహుమతులు ప్రధానం చేశారు. తెలుగు ఆంగ్లము గణితం పాఠాలను ఎలా బోధించాలో మాదిరి పార్టీ బోధన చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండు జనార్ధన్, తిరుపతి, సీఆర్పి దయాకర్, రవి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవం

**సీనియర్ జర్నలిస్ట్ ఘన సన్మానం..**




పాలేరు నవంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి: జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారంనేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో(రిజిస్ట్రేషన్-139/-2022)నేలకొండపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు మారేపల్లి రామదాసు, ను శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మైసా శ్రీనివాసరావు, గంజికుంట్ల వెంకన్న,మరియు గౌరవాధ్యక్షులు పెంటమళ్ళ కోటయ్య, పివి నాగిరెడ్డి, ప్రెస్ క్లబ్ గౌరవ సభ్యులు పాల్గొని ముందుగా జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి రామదాసు, శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ అయిన ప్రెస్ క్లబ్. గౌరవ అధ్యక్షులు పెంటమళ్ళ కోటయ్య, మాట్లాడుతూ గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన విధంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిల ఉన్నటువంటి జర్నలిస్టుల పై దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలంపల్లి నాగేశ్వరరావు,వడ్లమూడి వెంకటేశ్వర్లు, రామచంద్రరావు, పసుమర్తి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నరు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటం చేసేది సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య



టిఆర్ఎస్ పార్టీ ఆంబోత్ తండా గ్రామ అధ్యక్షులు లోకేష్ సీపీఎం పార్టీలో చేరిక ఈ సందర్బంగా యాదయ్య మాట్లాడుతు. నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేసేది సీపీఎం నే అన్నారు నాటి సాయుధ పోరాటం నుండి నేటి వరకు ప్రజలకు కష్టం వచ్చిన నష్టం జరిగిన ముందుండి పని చేస్తుంది అన్నారు నేటి ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవాలంబిస్తున్నాయ్ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారలు మోపుతూ నిత్యావసర సరుకుల ధరలను పెంచుతూ ప్రజలపై బండ మోపే పని చేస్తుంది మతం పేరుతో ప్రజలను విడదీసి ప్రజలను ఎనకటి రోజులకు తీసుకుపోతుంది భవిష్యత్తులో ప్రజల తరుపున ప్రభుత్వాలపై పోరాటంకు సిద్ధంగా ఉండాలి అన్నారు,ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి శ్యాం సుందర్, మండల కమిటీ సభ్యులు ఎస్. రాజు శాఖ కార్యదర్శి రవీందర్, రమేష్ పాల్గొన్నారు,

## మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలి: బోయ లింగస్వామి మాదిగ



చౌటుప్పల్, నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి):చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బోయ లింగస్వామి మాదిగ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణా మాదిగ ఆదేశాల మేరకు త్వరలోనే చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ సమావేశాలు నిర్వహించి కమిటీలు నియమిస్తామని అలాగే కృష్ణమాదిగ నాయకత్వం వర్గీకరణ కోసం మరో ఉద్యమానికి మాదిగలంతా సిద్ధంగా ఉండాలని అలాగే భారత రాజ్యాంగ హక్కుల కోసం జాతీ బిడ్డలు నిరంతరం పోరాడుతూనే ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ నాయకులు రొడ్డ ప్రవీణ్ కుమార్, బోయ పరమేష్, బోయ అనంద్, బోయ వంశీ, అరవీంద్, బర్కం పవన్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో తులేకలన్ అభివృద్ధి



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 16ప్రజాపాలన ప్రతినిధి: తులేకలన్ గ్రామ అభివృద్ధికి 12 లక్షల నిధులు మంజూరు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవ తో తులేకలన్ గ్రామంలో అంబేద్కర్ భవనానికి 6 లక్షల రూపాయలు, డ్వాక్రా భవనానికి 6 లక్షల రూపాయల నిధుల ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం టీఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు,సర్పంచ్ చిలుకల యాదగిరి, ఎంపీటీసీ నాగమణి భాస్కర్,మాజీ సర్పంచ్ బీరప్ప ఉప సర్పంచ్ రాజిరెడ్డి,సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ స్. రవీందర్ రెడ్డి, టీఆరెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుజ్జ యాదగిరి టీఆరెస్ పార్టీ నాయకులు వీరయ్య, కృష్ణ, వెంకటేష్, ఏ .కృష్ణ, కే. బాషా, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ధారూర్ జాతర మహోత్సవం

**ధారూర్ జాతర కార్యదర్శి దయానంద్**



వికారాబాద్ బ్యూరో 16 నవంబర్ ప్రజా పాలన : ధారూర్ జాతరకు భక్తులు తండోపతండాలుగా తరలి రావాలని ధారూర్ జాతర కార్యదర్శి దయానంద్ పిలుపునిచ్చారు. మంగళ వారం ధారూర్ మండల పరిధిలోని స్టేషన్ ధారూర్ గ్రామ సమీపంలో 100వ క్రైస్తవ జాతర ఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపులను ప్రేమించు క్షమించే గుణాన్ని ఏసుప్రభువు బోధించారని తెలిపారు. 1992 వ సంవత్సరంలో ప్రారంభమైన దారూరు జాతర నేటి సంవత్సరముతో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని స్పష్టం చేశారు. ఇండియాలోని అతి ప్రాముఖ్యమైన మెథడిస్ట్ క్రైస్తవ జాతరను హైదరాబాద్ బెంగళూరు రీజినల్ కాన్ఫరెన్స్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్నాయన్నారు. ఆత్మతో నింపబడిన సందేశాలు బైబిల్ అధ్యయనము ప్రత్యేక ప్రార్థనలు రోగుల స్వస్థత కొరకు ప్రత్యేక ప్రార్థనలు పిల్లల ప్రత్యేక కార్యక్రమాలు ఆరాధన ప్రార్థనలు రాత్రి భోజన సంస్కారం కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిషప్ డాక్టర్ ఎంఎ డానియల్ బిషప్ ఎంఎల్ కర్కారే ఏ జి ఎస్ విలియం కుమార్ సీజే ఇమ్మానుయేల్ రెవరెండ్ స్టీవెన్ సంజయ్ కుమార్ జేడీ గాబ్రియల్ పాస్టర్ కొనింటి మార్క్ ఫాస్టర్ జోయల్ పాస్టర్స్ డికనెసెస్ ఆర్ఈబి మెంబర్స్ భక్తులు తండోపతండాలుగా పాల్గొన్నారు.

## జాగృతి పోలీస్ కళాబృందం వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన



చౌటుప్పల్, నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జాగృతి పోలీస్ కళాబృందం వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు సీసీ కెమెరాల, బాల్యవివాహాలు, భ్రూణ హత్యలు, డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రగ్స్, రోడ్డు ప్రమాదాలు, మానవ అక్రమ రవాణా, చదువు విలువ నైతిక విలువలు మొదలైన అంశాలపై ప్రత్యేక అవగాహన ఆట పాటల ద్వారా సులభమైన రీతిలో చక్కగా వివరించారు బృందం సభ్యులు టీం ఇంచార్జ్ బండ్ల కృష్ణ, మన గంటి శంకర్, స్వామి, ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్ రావు, లెక్చరర్స్ గణేష్, శాలిని, ఉమా, హైమావతి, పద్మజ, స్వప్న, బాల లింగం, శ్రవణ్, పాల్గొన్నారు,

## బ్యాంకు స్కీమ్స్ పై జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం



మంచిర్యాల టౌన్, నవంబర్ 16, ప్రజాపాలన : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు ఎంవీ రూరల్ ఫోక్ అర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత వారు మంచిర్యాల పట్టణంలో "సౌత్ ఇండియన్ బ్యాంక్" నందు బ్యాంకు స్కీమ్స్ పై జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ మోసాలపై బ్యాంకులో ఎలాంటి ఫిర్యాదులకైన, ఆధార్ లింక్ ను బ్యాంకులో అప్డేట్ కోసం మరియు బ్యాంక్ లో ఎలాంటి సమస్యలు ఉన్నా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టోల్ ఫ్రీ నెంబర్ 14448 కి కాల్ చేయలని, మరియు అదే విధంగా సైబర్ మోసాల కు టోల్ ఫ్రీ నెంబర్ 19304 కాల్ చేసి సమాచారాన్ని తెలుసుకొని పొందవలసినదిగా అని ప్రజలకు అర్థమైనటువంటి రూపకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్డీఎం మైపాల్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్, బ్యాంక్ స్టాఫ్ సిబ్బంది, బ్యాంకు కస్టమర్లు మరియు కాళాజాత కార్యకర్తలు విజయ్ మెజీషియన్ చిరంజీవి డప్పు ప్లేయర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి



జన్నారం, నవంబర్ 16, ప్రజాపాలన: తెలంగాణ పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని, తెలంగాణ స్టూడెంట్ యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. బుధవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కేంద్రంలో మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థిరాలు, స్టూడెంట్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల ఫోటో ట్రేడ్ ఎక్స్పో పండగను విజయవంతం చేయాలి



జన్నారం, నవంబర్ 15, ప్రజాపాలన: బుజ్జిగాడు జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఫోటోగ్రాఫర్ అందరూ హైదరాబాదులో జరిగే ఫోటోగ్రాఫర్ల ఫోటో ట్రేడ్ ఎక్స్పోకు సంబంధించిన వాల్ పోస్టర్లను జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పోతు వేణుగోపాల్ మాట్లాడుతూ తెలంగాణలో జరిగే అతిపెద్ద ఫోటోగ్రాఫర్ల ఫోటో ట్రేడ్ ఎక్స్పో పండుగను విజయవంతం చేయాలని ఫోటోగ్రాఫర్లందరూ తరలిరావాలని ఆయన కోరారు. ఈనెల 18,19, 20 తేదీలలో కేబీఆర్ కనెక్షన్ ఎల్బీనగర్ హైదరాబాదులో ఉంటుందని ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు పోతు వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి గంగాధర్, ఉపాధ్యక్షుడు పవన్ చారి, జిల్లా ఉప కార్యదర్శి తోట చంద్రశేఖర్, కస్తూరి ప్రభాకర్ భీమేష్, సాయి, స్వామి, ప్రశాంత్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లలు చెరువులో వదిలిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్, నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి):చౌటుప్పల్ పట్టణ మున్సిపల్ కేంద్రంలో లక్కారం పెద్ద చెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కార్మికులు ఉపాధి పెంపొందించుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం మత్స్య కార్మికులకు చాలా లాభదాయకమని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు72,000 చేప పిల్లలను ఆయన చేతుల మీదుగా చెరువులో వదలడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పాశం సంజయ్ బాబు,రవితేజ, యాట రమేష్, రవి నాయక్, మత్స్య కార్మికులు పాల్గొన్నారు,

# బాలల దినోత్సవ వేడుకలు



మధిర నవంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి :మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు బాలల దినోత్సవ సందర్భంగా రెండవ రోజు ముఖ్యఅతిథి కొండ బాల కోటేశ్వరావు హాజరై కళాకారుల గురించి మధిర అంటేనే కళాకారులకు ఎప్పుడు ఆదరిస్తారని కళాకారులకు పుట్టిన గడ్డం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల అంతరించిపోతున్న కళలను ఆదరించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావు పేర్కొన్నారు. సిల్వర్ జూబ్లీ జాతీయస్థాయి బాలోత్సవం రెండో రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న రోజుల్లో ప్రాచీన కళలుఅంతరించిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి తరుణంలో రామ భక్త సీతయ్య కళాపరిషత్ ఆధ్వర్యంలో జాతీయ బాలోత్సవ్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. రెండో రోజు బాలోత్సవ్ కార్యక్రమంలో నీ సత్తా చాటుకో, నీతి పద్యాలు, ఏకపాత్రాభినయం, విచిత్ర వేషాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్ గడ్డం సుబ్బారావు రోశయ్యచౌదరి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ కురిచేటి సత్యనారాయణ గురువులు రావూరి శ్రీనివాస్ టీవీ రెడ్డి రంగశెట్టి కోటేశ్వరరావు కళాకారుల పిల్లలు సందర్భంగా ముగింపు కార్యక్రమానికి 25వ బాలోత్సవ కార్యనిర్వహ అధ్యక్షులు బాబ్ల మాట్లాడుతూ ఈ సంవత్సరం 16 15 రెండు రోజులు ముగింపు సందర్భంగా ప్రజలకు రాజకీయ నాయకులకు అధ్యాపకులు ఉపాధ్యాయులకు చిన్నారి తల్లిదండ్రులకు సహకారాలు పేరుపేరునా ధన్యవాదాలు అభినందనలుకృతజ్ఞతల్ను తెలిపారుఈ సాయం సహకారాలు అందించిన వారికి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



మధిర రూరల్ నవంబర్ 16 ప్రజాపాల నప్రతినిధి మండలం పరిధిలో మాటూరు పేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ పర్యటించి హాస్పిటల్ లో ఉన్నప్రజల ఆరోగ్యం పై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవుప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యతమాటూరు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాటూరు పేట లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకోవడానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మండల మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది దీనిలో భాగంగా ఉద్యోగుల హాజరు రిజిస్టర్ను పరిశీలించి హాస్పిటల్ లోని రోగులను సౌకర్యాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడుతుందని ప్రజల ఆరోగ్యమే దిశగా పనిచేస్తున్నటువంటి సందర్భంలో వైద్యులు వైద్య సిబ్బంది ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా కష్టపడి పని చేయాలని అన్నారు ప్రజల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదని అన్నారు, అనంతరం జిల్లా పరిషత్ నిధుల తో జరుగుతున్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరమ్మత్తులను పరిశీలించి పనిలో నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వైద్య సిబ్బంది, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు రావూరి శ్రీనివాస్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరావు భాస్కర్ రెడ్డి అప్పారావు అబ్బూరి రామన్ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం: బిజెపి నియోజవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు



మధిర రూరల్ నవంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి తెలంగాణలో అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యంమధిర మండల పరిధిలో మంగళవారం నాడు బిజెపి ఆధ్వర్యంలో మల్లవరం గ్రామంలో దళితవాడలో బస్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాలు, తెలంగాణ లో అభివృద్ధి పలు అభివృద్ధి కార్యక్రమాలు పై ప్రజలు వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యలు గా మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు , దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు, దళితమోర్చ జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, జిల్లా దళితమోర్చ కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతామల్ల విరస్వామి పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీలకు ఎక్కువ నిధులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం అని, అంతర్గత సీసీ రోడ్ నిర్మాణాలు, స్మశాన వాటిక అభివృద్ధి, రైతు వేదికలు తదితర ప్రధానమైన గ్రామ అభివృద్ధి కి దోహద పడేది ఎక్కువ నిధులు ఇచ్చేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అని అన్నారు. కానీ తెరాస రాష్ట్ర ప్రభుత్వం మొత్తం మాతోనే అభివృద్ధి జరిగిందని ప్రజలను మోసం చేస్తున్నది. దళితులును మాయ మాటలతో మోసం చేస్తున్న తెరాస ప్రభుత్వాన్ని ప్రజలు విశ్వాసించరని అన్నారు. తెలంగాణ లో దళితులకు ప్రతి కుటుంబానికి దళితబంధు ఇవ్వాలని తెరాస ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ లో రాబోయే ప్రభుత్వం బిజెపి అని, రాష్టంలో అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం అని అన్నారు.ఈ కార్యక్రమం లోమండలబిజెపి అధ్యక్షులు గుండా చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కొప్పురావూరి రామ యోగేశ్వరావు,మండల ఉపాధ్యక్షులు పెరుమాళ్లపల్లి మోహన్ రావు, పెరుమాళ్లపల్లి శ్రీకాంత్, గరిడేపల్లి వేణు, పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్తీకమాస అన్నదానం



మంచిర్యాల టౌన్, నవంబర్ 16, ప్రజాపాలన : కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మంచిర్యాల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని ఐబి చౌరస్తాలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అక్టోబర్ నెల 26వ తేదీన మొదలైన ఈ అన్నదాన కార్యక్రమాలు ఈనెల 22వ తేదీ వరకు ప్రతిరోజు నిరాటంకంగా కొనసాగుతూ 21వ రోజు ఘనంగా పూర్తి చేశారు. బుధవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి దాతగా సూర సతీష్ వ్యవహరించగా కార్యక్రమానికి అతిథిగా వాసవి క్లబ్ జిల్లా క్యాబినెట్ కోశాధికారి పుల్లూరి బాలమోహన్ విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదానం తో పాటు మంచిర్యాలలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలోని మానసిక వికలాంగులకు ప్రతిరోజు భోజనం అందజేస్తు నిరుపేద వైశ్య కుటుంబానికి చెందిన గర్రెపల్లి ముక్తేశ్వర్ కు 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కేశెట్టి వంశీకృష్ణ, కార్యదర్శి నలుమాసు ప్రవీణ్, ప్రోగ్రాం చైర్మన్ పడకంటి శ్రీనివాస్, క్యాబినెట్ కోశాధికారి పుల్లూరి బాలమోహన్, రీజియన్ చైర్మన్ ఉత్తూరి రమేష్ తో పాటు వాసవి క్లబ్ నాయకులు దొడ్డ ముత్తయ్య, కచకినారపు రమేష్, ఎర్రం వెంకటేష్, నకిరికొమ్ముల రాజేంద్రప్రసాద్, పడకటి వీరయ్య, తోట రాజయ్య, పుత్తూరు వేణు, చిట్టిమల్ల శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహిస్తున్న చివగొని వెంకటేష్ కవితలు దంపతులు



చౌటుప్పల్, నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహిస్తున్న చివగొని వెంకటేష్ కవిత దంపతుల వారి ప్రథమ పుత్రిక భవ్య శ్రీ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని అదే విధంగా అయ్యప్ప స్వాములకు ఈ సంవత్సరం అన్నదానం నిర్వహిస్తున్న అని తెలిపారు,ఈకార్యక్రమంలో చెరుకు అశోక్ గౌడ్, తూర్పునూరు నరసింహ, చివగొని మహేష్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేష్, ఐతేగోని శ్రీను, వంగూరి శీను, సిలువేరు రాజు, మార్గం శేఖర్, బొల్ల ప్రవీణ్, మడుపు శ్రీకాంత్, శివా, జగన్, ఆలయ పూజారి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు,

## ప్రతి ఒక్కరిలో దైవభక్తి ఉండాలి

ప్రజా పాలన షాబాద్: అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి 10 లక్షల విరాళం.ప్రతి ఒక్కరికి దైవభక్తి, దేశభక్తి, పితృభక్తి, సంఘభక్తి ఉండాలని షాబాద్ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు.దేవాలయాల పునరుద్ధరణ లో భాగంగాషాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలం పరిధిలోని కొత్తూరు అయ్యప్ప స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి తన వంతుగా స్పందించారు. ఇందుకోసం రూ. 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించిన అవినాష్ రెడ్డి దేవాలయ నిర్మాత, ప్రధాన అర్చకులు సతీష్ నాయర్ స్వామికి అందించారు.అయ్యప్ప దీక్ష తనను ఎంతనో ప్రభావితం చేసిందని అవినాష్ రెడ్డి తెలిపారు. నందిగామ ఎంపిటిసి కుమారస్వామి గౌడ్, మాజీ సర్పంచ్ రామన్న,బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేటర్ మండాడి రవిందర్ రెడ్డి, దర్పల్లి రవీందర్ గౌడ్,లక్ష్మయ్య యాదవ్, హరి జీవన్ , దుర్గయ్య గౌడ్, తుమ్మల నరసింహ, కుమార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, జంగయ్య గౌడ్, నాట్కో శీను, మల్లేష్ ,అంజిరెడ్డి, సంకేపల్లి గూడా ఉపసర్పంచ్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా.. మా గోడు వినండి గ్రామ సర్పంచులు



మధిర రూరల్ నవంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో సైదాపురం గ్రామపంచాయతీ అయ్యా ముఖ్యమంత్రి మా గ్రామ అభివృద్ధికి తోడ్పడండి గ్రామ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు గ్రామం పంచాయతీ లేక,రాక సతమతమవుతున్న గ్రామ సర్పంచులుగత 12 నెలల నుండి కేంద్రం నిధులు రావడం లేదు, రాష్ట్ర ప్రభుత్వం నిధులు రావటం లేదుపులిబండ్ల చిట్టిబాబుసైదల్లి పురం సర్పంచ్తెలంగాణ రాష్ట్ర గ్రామ సర్పంచ్ లు గ్రామ అభివృద్ధి కి నిధులు రాక బాధలు పడుతున్నారు.. గత 12 నెలల నుండి కేంద్రం నిధులు రావడం లేదు, గత నాలుగు నెలల నుండి రాష్ట్ర ప్రభుత్వం నిధులు రాక పంచాయతీలు అభివృద్ధి జరగటం లేదు. ప్రతి నెల వేయాల్సిన నిధులు రాక పంచాయతీ ట్రాక్టర్ చెక్కులు నిధులు లేక ఫ్రీజింగ్ ఉండటం వలన పంచాయతీ సర్పంచుల పర్సనల్ అకౌంట్ లాక్ చేసి బ్లాక్ లిస్టులో పెట్టడం సర్పంచులకు చాలా బాధగా ఉంది.. ప్రభుత్వం దగ్గర నిధులు లేకపోతే సర్పంచులు అకౌంట్ లాక్ చేయడం చాలా దురదృష్టకరమైన విషయం దీని వలన వ్యక్తిగత అవసరాలకు కూడా అమౌంట్ విత్ డ్రా చేసుకొని అవకాశం లేక చాలా బాధపడుతున్నారు తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికైనా నిధులు వేసి సర్పంచులను కాపాడుకోగలరని సర్పంచ్ లు కోరుతున్నారు..

## ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలి



జన్నారం, నవంబర్ 16, ప్రజాపాలన: ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని బీసీ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కు విజ్ఞప్తి చేస్తున్నట్లు బీసీ కులాల ఉద్యమ పోరాట సమితి మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ కోడిజుట్టు రాజన్న అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీలో కులాల వారిగా జనాభా లెక్కల వివరాలు లేకపోవడం వలన రిజర్వేషన్ల శాతం నిర్ణయించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వ రంగ సంస్థలలో ఉన్న ఖాళీల కేంద్ర ప్రభుత్వ పరంగా విద్య, ఉద్యోగ రిజర్వేషన్లను 27 శాతం నుంచి 56 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. చట్టసభలో 50% రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టాలన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగానే బీసీలకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బీసీ యాక్ట్ తీసుకురావాలని, కేంద్ర స్థాయి స్థాయిలో రెండు లక్షల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంఘం సీనియర్ నాయకుడు అక్క పెల్లి నరసింహులు, కోడూరి చంద్రయ్య ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బీసీ సంఘం కో కన్వీనర్, మామిడి విజయ్, జంగం సంతోష్, ఆడేపు లక్ష్మీనారాయణ, మూల భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా లో పంచాయతీ రాజ్ మెదక్ రీజియన్ సూపరింటెండింగ్ ఇంజనీర్ పర్యటన



హైదరాబాద్ 16 నవంబర్ ప్రజాపాలన: పంచాయతీ రాజ్ మెదక్ రీజియన్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సంగారెడ్డి జిల్లా లో ప్రగతి లో ఉన్న డి.పి.ఆర్.సి.భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు.బుధవారం నాడు సంగారెడ్డి జిల్లా లో ప్రగతి లో ఉన్న పలు అభివృద్ధి పనులను పంచాయతీ రాజ్ శాఖ మెదక్ రీజియన్ సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.జోగారెడ్డి తనిఖీ చేశారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. అభివృద్ధి పనులను సకాలం లో పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్ తుమ్మలపల్లి జగదీశ్వర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తులసి రాం తదితరులు వెంట ఉన్నారు.

## అన్ స్టాపబుల్ సక్సెస్ కి కారణం వారేనా?




వెండితెరపై మెరుపులు మెరిపిస్తూ ప్రత్యర్థుల్ని హడలెత్తించే నందమూరి బాలకృష్ణ ఓ టాక్ షోకు హోస్ట్ గా వ్యవహరిస్తారని ఎవరూ ఊహించి వుండరు. కానీ అలాంటి అసాధ్యం అనుకున్న దాన్ని ఆహా ఓటీటీ సుసాధ్యం చేసి చూపించి ఔరా అనిపించింది. నందమూరి బాలకృష్ణ హోస్ట్ గా ఆహా ఓటీటీ మొదలు పెట్టిన టాక్ షో అన్ స్టాపబుల్ విత్ ఎన్ బికె . ఊహించని విధంగా ఈ టాక్ షో ఆహా లోనే కాకుండా ఇండియన్ టాక్ షోల్లో వన్ ఆఫ్ ద బెస్ట్ టాక్ షోగా బ్లాక్ బస్టర్ హిట్ అనిపించుకుంది. ఐఎండీబీ రేటింగ్స్ లోనూ అదుర్స్ అనిపించుకుని టాప్ రేటింగ్ ని సొంతం చేసుకుని ఔరా అనిపించింది. ఈ షోకు ముందు బాలయ్య టాక్ షో చేయడం ఏంటీ? అని ప్రశ్నించిన వాళ్లే ఇప్పుడు షోలో ఆయన స్టైల్ తనదైన స్టైల్లో సెలబ్రిటీలని ఆటపట్టిస్తున్న తీరుకు ఫిదా అయిపోతున్నారు. షోకు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ టాక్ షో తరువాత చాలా మందిలో వున్న అపోహలన్నీ తొలగిపోయాయి. షోలోకి ఎంటరైన వారు కూడా బాలయ్యలో వున్న కొత్త యాంగిల్ ని చూసి ముచ్చపడుతున్నారు. బాలయ్యతో కలిసి షోలో గోల చేస్తున్నారు.

## చిరు సినిమా కోసం డిస్ట్రిబ్యూటర్ల కండీషన్స్?



వచ్చే ఏడాది సంక్రాంతి సీజన్ క్రేజీ సినిమాలతో రసవత్తరంగా సాగబోతోంది. గత కొన్నేళ్లలో ఎప్పుడూ సంక్రాంతి బరిలో పోటీపడని మెగాస్టార్ చిరంజీవి నందమూరి బాలకృష్ణ పోటీపడబోతున్నారు. గాడ్ ఫాదర్ తరువాత మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మాస్ మసాలా యాక్షన్ ఎంటర్ టైనర్ వీల్తేరు వీరయ్య . బాబి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో మాస్ మహారాజా రవితేజ కీలక అతిథి పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. క్రేజీ కాంబినేషన్ లో రూపొందుతున్న ఈ మూవీని టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఈ మూవీని సంక్రాంతికి విడుదల చేయబోతున్నారు. ఇక ఇదే నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న మరో యాక్షన్ ఎంటర్ టైనర్ వీర సింహారెడ్డి . గోపీచంద్ మలినేని డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో బాలయ్యకు జోడీగా శృతిహాసన్ నటిస్తుండగా కీలక పాత్రల్లో వరలక్ష్మీ శరత్ కుమార్. దునియా విజయ్ నటిస్తున్నారు. సాల్ట్ అండ్ పెప్పర్ లుక్ లో బాలయ్య నటిస్తున్నఈ మూవీతో చిరుకు పోటీగా సంక్రాంతి బరిలో దిగుతున్నారు. దీంతో ఈ సంక్రాంతి సమరం రసవత్తరంగా మారబోతోంది. విచిత్రం ఏంటంటే ఈ రెండు క్రేజీ సినిమాలని మైత్రీ మూవీ మేకర్స్ వారే నిర్మిస్తున్నారు. అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ మూవీస్ సంక్రాంతి బరిలో పోటీపడటం ఇష్టం లేకపోయినా బాలయ్య కారణంగా ఈ పోటీకి సై అనేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ రెండు మూవీస్ ని ప్రతీ ఏరియాలోనూ ఒకే డిస్ట్రిబ్యూటర్ కి ఇచ్చేస్తున్నారట. అయితే కొంత మంది డిస్ట్రిబ్యూటర్లు మాత్రం చిరు సినిమాకు కండీషన్స్ పెడుతున్నట్టుగా తెలుస్తోంది. నైజాం ఏరియాలో రెండు సినిమాల రైట్స్ కి 35 కోట్లు విలువ కట్టారట. ఇక సీడెడ్ కు వచ్చేసరికి రూ. 24 కోట్లు చెబుతున్నారని తెలుస్తోంది.

## అవుట్ డేటెడ్ డైరెక్టర్లు స్ట్రాంగ్ కంబ్యాక్ ఇస్తారా..?



కొత్త నీరు వచ్చినప్పుడు పాత నీరు కొట్టుకుపోవడం సహజమే. సినీ ఇండస్ట్రీలో సైతం యువ తరం రాణిస్తున్నప్పుడు మెల్లి మెల్లిగా ఓల్డ్ జనరేషన్ ప్రభ తగ్గిపోతూ ఉంటుంది. హీరోల విషయంలో తప్ప దాదాపు మిగతా అన్నిట్లోనూ ఇదే జరుగుతుంది. విభిన్నమైన ఐడియాలతో రోజుకో కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం అవుతున్న తరుణంలో.. ఒకప్పుడు స్టార్ డైరెక్టర్స్ గా రాణించిన వారు అవుట్ డేటెడ్ అవుతున్నారు. అయినప్పటికీ కొందరు యంగ్ డైరెక్టర్స్ తో పోటీ పడటానికి ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. టాలీవుడ్ లో కొన్నేళ్లపాటు మోస్ట్ డిమాండబుల్ డైరెక్టర్ గా కొనసాగిన శ్రీను వైట్ల కెరీర్ గత కొన్నేళ్లుగా ఆశించిన విధంగా సాగడం లేదు. హిట్లు వస్తున్నాయని ఒకే తరహా సినిమాలు తీయడంలో.. బోర్ గా ఫీలై జనాలు వాటిని రిజెక్ట్ చేశారు. బ్యాక్ టూ బ్యాక్ ఫ్లాప్స్ రావడంతో.. దర్శకుడు చాలా కాలంగా సైలెంట్ అయిపోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో మళ్ళీ కంబ్యాక్ ఇవ్వడానికి గట్టిగా ట్రై చేసిన శ్రీను వైట్ల.. మంచు విష్ణుతో 'ఢీ' కి సీక్వెల్ గా 'డి అండ్ డి – డబుల్ డోస్' అనే సినిమాని అనౌన్స్ చేశాడు. అయితే ఈ ప్రాజెక్ట్ ప్రకటనకే పరిమితమైంది. దీంతో ఇప్పుడు మ్యాచో స్టార్ గోపీచంద్ తో ఓ మూవీ చేయటానికి సన్నాహాలు చేసుకుంటున్నారు. త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లనుంది. ఈ చిత్రంతో మళ్లీ అగ్ర హీరోల దృష్టిని ఆకర్షించాలని శ్రీను ఆశ పడుతున్నారు. తెలుగులో ఫ్లాప్ డైరెక్టర్ గా ముద్రపడిపోయిన మెహర్ రమేష్.. 'షాడో' తర్వాత మరో సినిమా చేయలేదు. అయితే ఇన్నేళ్లకి ఇప్పుడు తన అన్నయ్య మెగాస్టార్ చిరంజీవితో మూవీ చేసే అవకాశం అందుకున్నాడు. తమిళ్ లో విజయవంతమైన 'వేదలమ్' సినిమాని "భోళా శంకర్" పేరుతో రీమేక్ చేస్తున్నాడు. ప్రస్తుతం సెట్స్ మీదున్న ఈ మూవీ వచ్చే యేడాది ప్రేక్షకుల ముందుకి రానుంది. భోళా శంకర్ మీద దర్శకుడు బోలెడన్ని ఆశలు పెట్టుకున్నారు. సినిమా ఫలితంపై ధీమాగా ఉన్నాడు. మరి ఈ మెగా గోల్డెన్ ఛాన్స్ మెహర్ రమేష్ కు ఎలాంటి సక్సెస్ అందిస్తుందో చూడాలి. మాస్ అండ్ కమర్షియల్ డైరెక్టర్ గా గుర్తింపు పొందిన వి.వి. వినాయక్.. కొన్నేళ్లుగా ఆఫ్ లైన్ లో ఉండిపోయారు. ఒకప్పుడు స్టార్ హీరోలందరితో బ్లాక్ బస్టర్స్ తీసిన దర్శకుడు.. 'ఇంటెలిజెంట్' ఫ్లాప్ తర్వాత మరో చిత్రాన్ని అందించలేదు. కానీ ఇప్పుడు హిందీ చిత్రంతో సత్తా చాటడానికి చూస్తున్నాడు. తెలుగులో సూపర్ హిట్టయిన 'ఛత్రపతి' సినిమాని వినాయక్.. హిందీలో రీమేక్ చేస్తున్నాడు.

## చిట్టీ హైటే తనకు ఇబ్బందిగా మారిందా?

ఇండస్ట్రీలో ఎవరు ఎప్పుడు టాప్ రేంజ్ లోకి వెళతారో.. ఎవరు ఎప్పుడు లైమ్ లైట్ నుంచి తెర మరుగవుతారో ఇక్కడ చెప్పడం కష్టం. ప్రతీ శుక్రవారం జాతకాలు మారిపోయే ఇండస్ట్రీ ఇది. అందుకే ప్రతీ మార్పుని కొంత మంది అంతే స్పోర్టీవ్ గా తీసుకుంటూ ముందుకు వెళుతుంటారు... మరి కొంత మంది మార్పులకు తట్టుకోలేక తమని తాము మార్చుకోలేక తెరమరుగవుతుంటారు. ఇక కొంత మంది మాత్రం తోలి సినిమాతో ఊహించని విధంగా బ్లాక్ బస్టర్ ని సొంతం చేసుకుని ఆ క్రేజ్ ని కాపాడుకోవడం కోసం సతమత మవుతుంటారు. సరిగ్గా ఇప్పుడు ఇదే తరహాలో తొలి సినిమాతో వచ్చిన క్రేజ్ ని కాపాడు కోవడానికి తెగ ఇబ్బందులు పడుతోంది ఫరియా అబ్దుల్లా. నవీన్ పొలిశెట్టి హీరోగా అనుదీప్ కె.వి దర్శకత్వంలో దర్శకుడు నాగ్ అశ్విన్ నిర్మించిన కామెడీ ఎంటర్ టైనర్ 'జాతిరత్నాలు'. ఈ మూవీ ద్వారా తెలుగు తెరకు పరిచయమైన పొగుడు కాళ్ల సుందరి ఫరియా అబ్దుల్లా. ఈ మూవీ ప్రమోషన్స్ లో తన హైట్ తో టాల్ హీరో ప్రభాస్ కే షాకిచ్చేసింది. 'జాతిరత్నాలు' ట్రైలర్ ని ముంబైలో ప్రభాస్ రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా నవీన్ పొలిశెట్టి ప్రియదర్శితో పాటు ప్రభాస్ దగ్గరికి ఫరియా కూడా వెళ్లింది. ఆ టైమ్ లో ఫరియాని చూసిన ప్రభాస్ ఒక్కసారిగా షాక్ అయి 'ఈవిడేంటీ ఇంత పొడుగుంది. నిజమేనా లేక షూస్ హీల్స్ ఏమైనా వేసుకుందా' అంటూ అవాక్కయ్యాడు. ఆ తరువాత ఈ మూవీతో ఫరియా అబ్దుల్లా భారీ బ్లాక్ బస్టర్ ని సొంతం చేసుకుని డార్లింగ్ చిట్టి గా మారిపోయింది. అయితే తన హైటే ఇప్పుడు ఫరియాకు ఇబ్బంది కరంగా మారిందా? అనే కామెంట్ లు వినిపిస్తున్నాయి. ఈ మూవీ తరువాత ఫరియా 'బంగార్రాజు'లోని ఓ స్పెషల్ సాంగ్ లో మెరిసింది. పెద్దగా పేరు రాలేదు. ఆ తరువాత తను హీరోయిన్ గా నటించిన సెకండ్ ఫిల్మ్ 'లైక్ షేర్ అండ్ సబ్స్ క్రైబ్'. సంతోష్ శోభన్ హీరోగా మేర్లపాక గాంధీ రూపొందించిన ఈ మూవీ రీసెంట్ గా విడుదలై ఆశించిన ఫలితాన్ని రాబట్టలేక పోయింది. ప్రస్తుతం మాస్ మహారాజా రవితేజ తో కలిసి 'రావణాసుర' మూవీలో నటిస్తోంది. దీనిపైనే ఈ అమ్మడు ఆశలు పెట్టుకుంది. అయితే తన హైట్ కూడా ఇబ్బందికరంగా మారినట్టు తెలుస్తోంది. 5 ఫీట్ 6 ఇంచెస్ వున్న ఫరియా పక్కన నటించాలంటే యంగ్ హీరోలు హైట్ తక్కువగా కనిపించే ప్రమాదం వుందని ఫీలవుతున్నారట. ఆ కారణంగా ఫరియాకు అవకాశాలు రావడం లేదని ఇన్ సైడ్ టాక్.



## బాస్ పార్టీకి పోటీగా థమన్ ఏ ప్లాన్ తో వస్తాడో..?



2023 సంక్రాంతి సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి నటించిన 'వాల్తేరు వీరయ్య' మరియు నటసింహం నందమూరి బాలకృష్ణ చేస్తున్న 'వీర సింహా రెడ్డి' సినిమాలు విడుదల కాబోతున్నాయి. ఒకేసారి ఇద్దరు సీనియర్ హీరోలు బరిలో దిగుతుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది. ఇప్పటి నుంచే మెగా – నందమూరి అభిమానులు సోషల్ మీడియాలో నువ్వా నేనా అంటూ కయ్యానికి కాలు దువ్వుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రెండు చిత్రాలను నిర్మిస్తున్న మైత్రీ మూవీ మేకర్స్.. ఇరు వర్గాల వారిని సంతృప్తి పరిచేలా అప్డేట్స్ ఇవ్వాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో 'వాల్తేరు వీరయ్య' సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ ని రిలీజ్ చేయడానికి రెడీ అయ్యారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన 'బాస్ పార్టీ' అనే సాంగ్ ని ఈ వారంలో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. మాసివ్ సాంగ్ లో బాస్ ఎనర్జిటిక్ స్టెప్పులతో మైండ్ బ్లోయింగ్ గా ఉంటుందని దేవి అందరిలో అంచనాలు నెలకొల్పాడు. ఇటీవల కాలంలో డీఎస్పీ ఆశించిన స్థాయిలో సంగీతం ఇవ్వడం లేదనే ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. 'పుష్ప' తర్వాత మళ్ళీ చార్ట్ బస్టర్ ఇవ్వలేదని అభిమానులు నిరుత్సాహ పడ్డారు. అయితే ఇప్పుడు 'వాల్తేరు వీరయ్య'తో ఆ లోటు తీరుస్తారని.. 'బాస్ పార్టీ' తో అదరగొడతాడని ఆశిస్తున్నారు. చిరంజీవి సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ అప్డేట్ రావడంతో బాలకృష్ణ ఫ్యాన్స్ కూడా 'వీర సింహా రెడ్డి' మూవీ నుంచి అప్డేట్ కోరుతున్నారు. 'బాస్ పార్టీ' కి పోటీగా ఎస్ థమన్ కంపోజ్ చేసిన ఓ మాస్ నంబర్ ని రిలీజ్ చేయాలని సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. థమన్ 'అఖండ' సినిమాకు అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్ అందించి సినిమా విజయంలో ముఖ్య భూమిక పోషించారు. అయితే ఆ తర్వాత సంగీత దర్శకుడి నుంచి మరో చార్ట్ బస్టర్ ఆల్బమ్ రాలేదని అంటున్నారు. ఆ మధ్య వచ్చిన 'థాంక్యూ'.. ఇటీవల రిలీజైన 'గాడ్ ఫాదర్' 'ప్రిన్స్' సినిమాల పాటలు ఆశించిన స్థాయిలో లేవనే కామెంట్స్ ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు 'వీర సింహా రెడ్డి' సినిమాతో థమన్ మరోసారి తన సత్తా చాటుతాడని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

## సూపర్ స్టార్ అన్నయ్యల షాడోని బ్రేక్ చేసిన తమ్ముళ్లు!



ఇండస్ట్రీకి తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని వారసులు ఎంట్రీ ఇస్తున్నారంటే? ప్రేక్షకాభిమానుల్లో అంచనాలు సహజంగానే ఏర్పడుతుంటాయి. తండ్రి ఇమేజ్ తో తనయుడు కొంత వరకూ సాగిపోవడానికి ఆస్కారం ఉంటుంది. ఆ తర్వాత అంతా ప్రతిభపైనే ఆధారపడి ఉంటుంది. ఈ విధానం అన్ని పరిశ్రమల్లోనూ కొనసాగుతుంది. అదే ఓ స్టార్ హీరో తమ్ముడో..అన్నో ఎంట్రీ ఇస్తున్నాడంటే? తనయుడిపై ఉన్నంత బజ్ తమ్ముళ్ల విషయంలో చోటు చేసుకోదు. ఒకవేళ క్రియేట్ అయినా అది ఎంతో కాలం కొనసాగదు. ఆ షాడో అన్నది కొంత కాలమే కనిపిస్తుంది. ఆ రకంగా అన్నయ్య షాడో ఇమేజ్ నుంచి బయటకొచ్చిన అగ్ర హీరోలు ఎవరైనా ఉన్నారంటే దక్షిణాది పరిశ్రమలో ఈ ముగ్గురు గురించే చెప్పాలేమో. మెగాస్టార్ చిరంజీవి తమ్ముడిగా టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన పవన్ కళ్యాణ్ పవర్ స్టార్ గా ఎలా ఎదిగారో తెలిసిందే. మెగా ఇమేజ్ తో లాంచ్ అయినా అటుపై అన్నయ్య ప్రభావం తనపై పడకుండా ఎంతో జాగ్రత్త పడ్డారు. తనకంటూ ఓ ఇమేజ్ ని క్రియేట్ చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది మంది అభిమానుల్ని సంపాదిం చుకున్నారు. అయితే పవన్ నటుడిగా కంటే వ్యక్తిగతంగా అభిమానులకు బాగా దగ్గరయ్యారు అన్నది వాస్తవం. ఆయనలో సేవాదృక్పథమే అతనికి అంత క్రేజ్ ని తీసుకొచ్చింది. పీకే జనసేన పార్టీని స్థాపించే వరకూ వచ్చారంటే? అభిమానుల్ను అతన్ని ఎంతగా ఇన్ స్పైర్ చేసారు అన్నది అద్దం పడుతుంది.

స్నేహా మ్యూచువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ త్రిఫ్ట్ మరియు క్రెడిట్ సొసైటి లిమిటెడ్.
PAY BACK TO SOCIETY — SNEHA CLUB
SNEHA GROUP OF ORGANISATIONS — SNEHA CLUB 20 YEARS CELEBRATIONS
(రిజిష్టర్.నెం.Regd.No. AMC/GNT/DCO/2015/3231)
ఆఫీస్ అడ్రస్సు: Opp S.B.I. ATM కసుకర్రు రోడ్ - పొన్నూరు
ఫోన్ : 08643 -244255
స్నేహ 21 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా
స్నేహా పెన్షన్ స్కీమ్
సభ్యులు ఈ సువర్ణవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.
ప్రతి నెల వడ్డీ మీరు పొందగోరినట్లయితే ప్రతి

| | |
|---|---|
| 1,00,000/- | 875/- |
| 5,00,000/- | 4375/- |
| 10,00,000/- | 8750/- |

గుణిజాలలో వడ్డీ పొందవచ్చు
చొప్పన ప్రతి నెల పొందగలరు.
గమనిక : మీ డిపాజిట్ 3 సం॥ కనీస వ్యవధిగా ఉంచినట్లయితే పై వడ్డీ రేట్లు వర్తిస్తాయి
మీ డిపాజిట్ 3సం॥ కాలవ్యవధికి 10.5% వడ్డీ ఇస్తున్నాం.
Sn.K. వరప్రసాదరావు స్నేహ క్లబ్ డిప్యూటి గవర్నర్-బాపట్ల సెల్ : 9440320562
Sn.K. రవికుమార్, Retired DSP, Guntur. సెల్ : 8247480974
Sn.Y. భూపతిరావు స్నేహ క్లబ్ ప్రెసిడెంట్ - కర్లపాలేం సెల్ : 7893413727
Sn.A. శ్రీధర్ డైరెక్టర్ అంబేద్కర్ టి.వి. - తెనాలి. సెల్ : 9491664469
Sn.K. వంశీ మేనేజర్ (అకౌంట్స్) సెల్ : 7660003989
Sn.P. ప్రకాశం అడ్మిన్ సెల్ : 8639287100
Opp S.B.I. ATM కసుకర్రు రోడ్ - పొన్నూరు, ఫోన్ : 08643 - 244255

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989